ప్రజాపాలన ప్రతినిధి :

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 5 సంచిక 166 | హైదరాబాద్, ఏప్రిల్ 08 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# చేతలకు దూరంగా డ్రగ్స్ కట్టడి

హైదరాబాద్, ఏప్రిల్ 6,:రాజధాని భాగ్యనగరానికి డ్రగ్స్ కొత్తేమీ కాదు. గతంలో పలుమార్లు నగరంలో డ్రగ్స్ పట్టుబడడం, కొందరిని అరెస్టు చేయడం, అనంతరం వారిని విడిచిపెట్టడం మామూలే. అయితే ఈసారి నగరంలో ఇదో సంచలనంగా మారింది. ఏ నోట విన్నా డ్రగ్స్ పారాయణమే. సంబంధం లేని సామాన్యులుకూడా డ్రగ్స్ గురించే చర్చ. ఇక మీడియాలో దీనికి సంబంధించిన కథనాలు ధారావాహికలా వెలువడుతున్నాయి. ఆదివారం తెల్లవారు జామున నగరంలోని బంజారాహిల్స్ లోని రాడిసన్ బ్లూ హోటల్లోని ఫుడింగ్ అండ్ మింక్ పబ్ పై పోలీసులు దాడిచేసి పలువురిని అదుపులోకి తీసుకోవడం, అందులో రాజకీయ నాయకులతో సంబంధాలున్నవారు, సినీ రంగ సన్నిహితులు ఉండడంతో డ్రగ్స్ పై పుంఖానుపుంఖాలుగా సమాచారం వెలువడుతున్నది. అయితే దీనిపై పోలీసులు దర్యాప్తులో పెద్దగా ముందంజ వేసింది లేదు. పబ్ మేనేజర్ మరికొంతమంది అనామకులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచడం తప్ప దీని వెనుకున్న బడాబాబుల గుట్టు రట్టు చేయడంలో విఫలమయ్యారనే చెప్పకతప్పదు. రైడ్ జరిగిన పబ్ మాజీ ఎంపీ కుమార్తెది కావడంతో పోలీసులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. పబ్ భాగస్వామి అభిషేక్ ఫోన్ ను విశ్లేషించిన పోలీసులు అతనికి పలువురు రాజకీయ, సినీ ప్రముఖులతో సంబంధాలున్నట్టు కనుగొన్నారు. అతడిని కష్టడీలోకి తీసుకుని ప్రశ్నిస్తే కీలక సమాచారం లభించే అవకాశముందని భావిస్తున్నారు. ఈ డ్రగ్స్ హడావిడిలో సీఎం కేసీఆర్ దేశరాజధాని దిల్లీ పర్యటన వార్తకుకూడా ప్రాధాన్యం ఇవ్వకపోవడం గమనార్హం. చాలా మాధ్యమాలు డ్రగ్స్ వార్తలు, దాని అనుబంధ వార్తలకే ప్రాధాన్యమిచ్చాయి. సీఎం ఎపుడు ఢిల్లీకి వెళ్లినా ఆ వార్తకు సంబంధించిన సమాచారం అందించే మీడియా ఈసారి ఆయన పర్యటనకు అంత ప్రాధాన్యమివ్వకపోవడం చర్చనీయాంశమైంది. రైడ్ జరిగిన ఫుడింగ్ అండ్ మింక్ పబ్ లో పోలీసులు **(మిగతా 2లో..)**

## ఇది తమిళిసై సమస్య కాదు..
## గవర్నర్ ఆఫీస్‌కి జరుగుతున్న అవమానం..

### హోంమంత్రి అమిత్‌షాతో తమిళిసై భేటీ



న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి : రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న తనను బీజేపీ నేత అని ఎలా అనగలుగుతున్నారని తెలంగాణా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ప్రశ్నించారు. ఢిల్లీ పర్యటన లో ఉన్న ఆమె బుధవారం ప్రధాన మంత్రితో, గురువారం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై హోంమంత్రికి వివరణ ఇచ్చారు. అమిత్‌షాకు గవర్నర్ తమిళిసై నివేదిక అందజేసినట్లు సమాచారం. హోంమంత్రితో సమావేశం అనంతరం ఆమె తెలంగాణా భవన్‌లోని శబరి బ్లాక్ వద్ద మీడియాతో మాట్లాడారు. పుదుచ్చేరి సహా అనేక అంశాలపై అమిత్ షాతో చర్చించానని చెప్పుకొచ్చారు. తాను ఎప్పుడూ నిర్మాణాత్మకంగా ఆలోచిస్తానని, తెలంగాణ ప్రజల కోసమే పని చేస్తానని నొక్కి చెప్పారు. భద్రాచలం రాముడి దర్శనానికి రోడ్డు మార్గంలోనే వెళ్తానని, సమ్మక్క-సారక్కకు దర్శిం చుకోవడానికి కూడా రోడ్డు మార్గం లోనే వెళ్ళానని చెప్పుకొచ్చారు. సమ్మక్క సారక్క దగ్గర తానేమీ అనలేదని, స్థానిక ఎమ్మెల్యే సీతక్క గుర్తించి ఈ అంశాన్ని లేవనెత్తారని వివరించారు. తాను అన్ని పార్టీల నేతలను కలిశానని, ఇంకా చెప్పాలంటే బీజేపీ నేతలను ఒకట్రెండు సార్లు మాత్రమే కలిశానని వెల్లడించారు. ఏదన్నా ఉంటే నన్ను అడగండి, నేను **(మిగతా 2లో..)**

## గవర్నర్ తో మాకు ఎలాంటి పంచాయతీ లేదు: కేటీఆర్



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తో తమకు ఎలాంటి పంచాయతీ లేదని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. గవర్నర్ తమిళిసై ఆరోపణలపై మంత్రి కేటీఆర్ స్పందించారు. తనుకు తానే ఊహించుకుంటే మేం ఏం చేయాలని అన్నారు. తనను ఇబ్బంది పెడుతున్నారని గవర్నర్ అన్నారన్నారు. కౌశిక్ రెడ్డి విషయంలో ఇబ్బంది పెట్టినందుకు తనను ఇబ్బంది పెడుతున్నామని గవర్నర్ అన్నారు.. గత గవర్నర్ నరసింహన్ తో తమకు ఎప్పుడూ ఇబ్బంది రాలేదని కేటీఆర్ అన్నారు.



## ధాన్యంపై గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఉద్యమం ఉద్ధృతం : నామా

న్యూఢిల్లీ, : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ రైతుల ధాన్యం సేకరణ అంశంలో కేంద్రం ప్రభుత్వంపై టీఆర్ఎస్ ఎంపీలు యుద్ధం చేశారని టీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వర రావు అన్నారు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కేంద్రం సేకరించే వరకు గల్లీ నుంచి **(మిగతా 2లో..)**



## ఇద్దరు ఎమ్మెల్యేలకు నాన్ బెయిలబుల్ వారెంట్

హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి :ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో ఇద్దరు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. రసమయి బాలకిషన్, నన్నపనేని నరేందర్‌కు ప్రజా ప్రతినిధుల కోర్టు నోటీసులు ఇచ్చింది. విచారణకు హాజరుకాకపోవడంతో న్యాయమూర్తి ఈ నిర్ణయం తీసుకున్నారు. 2012లో నిర్మల్ లో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంపై కేసు నమోదైంది. కేసుకు సంబంధించి ప్రజా ప్రతినిధుల కోర్టు విచారణ ముగించింది. ఈ నెల12న తీర్పు వెలువరించనుంది.

## రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై
## అమిత్ షా, మోడీ అసంతృప్తి



న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోడీ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. రాష్ట్రంలో డ్రగ్స్ కల్చర్ పెచ్చుమీరుతుండడంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోడీకి గవర్నర్ తమిళి సై సౌందరరాజన్ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గత ఆదివారం రాడిసన్ బ్లూ పబ్ లో దొరికిన డ్రగ్స్ గురించి గవర్నర్ కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ అవినితిపై గవర్నర్ ప్రత్యేక నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రోటోకాల్ పాటించకపోవడంపై గవర్నర్ తమిళిసై ఆగ్రహంతో ఉన్నారు. యాదాద్రి ఆలయాన్ని పునః ప్రారంభించిన తర్వాత దర్శానానికి వెళ్లిన గవర్నర్ పర్యటనకు జిల్లా కలెక్టర్, ఎస్పీ సహా.. కాదు కదా.. కనీసం ఆలయ ఈవో కూడా హాజరుకాని ఘటనతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురైనట్లు వార్తలు వచ్చాయి. పరిస్థితి రోజు రోజుకూ శృతి మించుతుండంతో సహించలేకపోయిన గవర్నర్ తమిళి సై ఢిల్లీలో హోం మంత్రి అమిత్ షా.. ప్రధాని నరేంద్ర మోడీలతో అపాయింట్ మెంట్ తీసుకుని స్వయంగా కలసి ఫిర్యాదు చేసినట్లు వార్తలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ వ్యవస్థను అపహాస్యం చేస్తూ.. రాజ్యాంగ వ్యవస్థలను అవమానించారని... కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని ఆమె ఫిర్యాదు చేయడంతో కేంద్ర ప్రభుత్వం విచారం వ్యక్తం చేసినట్లు సమాచారం. గవర్నర్ కి ప్రోటాకాల్ ఇవ్వకపోటం ఎంటి ? నిజమేనా ? అంటూ అమిత్ షా ప్రశ్నంచి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.

## మరో సారి మారిన పాఠశాల సమయాలు..




హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ విద్యార్థులకు ముఖ్య సూచన. పాఠశాలల పనివేళలు మరోసారి మార్పులు చేసింది విద్యాశాఖ. కొద్ది రోజుల క్రితం ఒంటిపూట బడులు ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఎండలు విపరీతంగా ఉండటంతో పనివేళల్ని కుదించింది రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడుల్ని నిర్వహిస్తోంది ప్రభుత్వం. ఇప్పుడు మరోసారి పనివేళల్ని మార్చింది. కొత్త సమయ సారిణి ని విడుదల చేసింది. ఎండలు దంచి కొడుతుండటంతో ఈ నిర్ణయం తీసుకుంది. మార్చి 31 నుంచి ఏప్రిల్ 6 వరకు 11.30 గంటల వరకు పాఠశాలల్ని నిర్వహించింది. **(మిగతా 2లో..)**

## ఢిల్లీ వీధుల్లో తెలంగాణ రైతులు ఉద్యమిస్తారు: కవిత



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి :కేంద్రంపై విమర్శలు గుప్పించారు ఎమ్మెల్సీ కవిత. రైతులకు మద్దతుగా నిలవాల్సిన కేంద్రం.. పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ధాన్యం సేకరణలో సరైన విధానమంటూ లేదని మండిపడ్డారు. ధాన్యం సేకరణపై ప్రతి సంవత్సరం క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు కవిత. దేశమంతా ధాన్యం సేకరణ విధానం ఒకే విధంగా ఉండాల్సిన అవసరముందన్నారు. దేశ వ్యాప్తంగా రైతులు చేసిన ఉద్యమం తో సాగు చట్టాలను వెనక్కి తీసుకున్నట్లు గానే తెలంగాణ లోని ప్రతి వరి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే ఢిల్లీ వీధుల్లో తెలంగాణ రైతులు ఉద్యమిస్తారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. ధాన్యం కొనుగోలుపై అన్ని రాష్ట్రాల్లో ఒకే విధానం ఉండాలని డిమాండ్ చేశారు. 130 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఆహార భద్రత ముఖ్యమని, భవిష్యత్తులో ఏదైనా సంక్షోభంతో ఆహార కొరత ఏర్పడితే ప్రపంచంలోని ఏ దేశమూ సాయం అందించలేదని ఎమ్మెల్సీ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార భద్రత కోసమే ఏర్పడిన ఎఫ్‌సీఐకి ఎలాంటి వార్షిక క్యాలెండర్ లేకపోగా, ధాన్యం సేకరణకు సరైన విధానం సైతం లేదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఎఫ్‌సీఐ వివిధ రాష్ట్రాల నుంచి ఒక పద్దతి లేకుండా ధాన్యాలను కొంటోందన్న ఎమ్మెల్సీ కవిత.. ప్రతి ఏడాది ఎఫ్‌సీఐ పంట కొనుగోలుకు సంబంధించిన వార్షిక క్యాలెండర్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వార్షిక క్యాలెండర్ ప్రకారం ప్రతి రాష్ట్రం ఏ పంట పండించాలి అనే విషయంపై అక్కడి రైతులకు స్పష్టత ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రం, కులం, మతంతో సంబంధం లేకుండా ఎక్కడ ఉన్నా రైతు రైతేనన్న ఎమ్మెల్సీ కవిత, కేంద్రం ఒక్కో రాష్ట్ర రైతులను ఒక్కోలా పరిగణంచకూడదన్నారు.



# భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, ఏప్రిల్ 7, ప్రజాపాలన :జిల్లాలో ఈ నెల 13 నుండి 24వ తేదీ వరకు జరుగనున్న ప్రాణహిత పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్తో కలిసి రాజస్వ మండల అధికారులు, పంచాయతీరాజ్, పోలీసు, పంచాయతీ శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో పుష్కర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాణహిత పుష్కరాలు ఈ నెల 13వ తేదీ సాయంత్రం గం 3.50 ని?లకు ప్రారంభమవుతాయని, జిల్లాలోని కోటపల్లి మండలం అర్జునగుట్ట, దేవులవాడ, వేమనపల్లి మండలం వేమనపల్లి లలో పుష్కర ఘాట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన రహదారి నుండి పుష్కరఘాట్లకు వెళ్ళేందుకు అంతర్గత రహదారులు, అప్రోచ్లోడ్ల మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని, ఘాట్ వెళ్ళే భక్తులకు దారి తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, వాహనాలు నిలిపేందుకు గుర్తించిన స్థలంలో తగు ఏర్పాట్లతో సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఘాట్లలో నది లోతుగా ఉన్న ప్రాంతాలను గుర్తించి భక్తులు వెళ్ళకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు., ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నదిలో దిగి స్నానం చేయలేని వృద్ధులు, దివ్యాంగుల కొరకు షవర్లు ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన పైపైన్ల పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మహిళలు బట్టలు మార్చుకునేందుకు ఘాట్ల వద్ద తాత్కాలిక గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వేసవికాలం అయినందన భక్తులకు త్రాగునీరు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, నీడ కొరకు టెంట్లు, రాత్రి సమయంలో భక్తులు ఇబ్బంది పడకుండా అవసరమైన విద్యుద్దీపాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండటంతో పాటు అవసరమైన మందులను శిబిరంలో ఉంచాలని, ఘాట్ల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుద్ధ్యం విషయంలో సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. పుష్కర ఏర్పాట్లు, నిర్వహణలో ఆయా శాఖల కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వేణు, శ్యామలాదేవి, జిల్లా పంచాయతీ అధికారి, పంచాయతీరాజ్ ఈ. ఈ., సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేతలకు దూరంగా డ్రగ్స్ కట్టడి

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానంగా మూడు టేబుల్స్ వద్ద పార్టీ చేసుకున్న కస్టమర్ల పైనే ఫోకస్ చేశారు. వీడియో ఫుటేజ్ పరిశీలించిన పోలీసులు ఆ సమయంలో ఆ గది చీకటిగా ఉండడంతో పార్టీ చేసుకున్న వారి ముఖాలు సరిగా కనిపించనట్టు తెలిసింది. కాగా పబ్ లోకి మైనర్లను అనుమతించడంపైకూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. పబ్ నిర్వాహకులు మైనర్లను అనుమతించలేదని బుకాయిస్తున్నా పోలీసులు ఫుటేజీలను నిశితంగా పరిశీలిస్తున్నారు. అసలు పబ్ లోకి డ్రగ్స్ ఎలా వస్తున్నాయన్న అంశంపైకూడా పోలీసులు, నార్కోటిక్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాయని సమాచారం. నగరంలో డ్రగ్స్ పెడ్లర్లను అదుపు చేస్తే సమాజానికి పట్టిన ఈ పీడను వదిలించుకోవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మద్యం అనుమతులపై ఆరా తీసినపుడు తమకు 24 గంటలూ మద్యం సరఫరా చేసేందుకు అనుమతి ఉందని పబ్ నిర్వాహకులు చెప్పడం గమనార్హం. అయితే ఆ అనుమతులు ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసినవని, వాటిని రెన్యూవల్ చేయించుకుంటున్నట్టు పోలీసులు దర్యాప్తులో తేలింది. పబ్ పై పలుసార్లు ఫిర్యాదులు వచ్చినా సరైన చర్యలు చేపట్టకపోవడంతో నేడు అది విశ్వరూపం దాల్చిందనేది సుస్పష్టం. ఇకనైనా పోలీసులు చట్టపరిధిలో పబ్ లపై పట్టు బిగిస్తే డ్రగ్స్ మహమ్మారిని అదుపు చేయడం అసాధ్యం కాబోదు.

## మరో సారి మారిన పాఠశాల సమయాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు పనివేళల్ని మళ్లీ మార్చింది. పాఠశాలల్ని 12.30 గంటల వరకు నడపాలని తాజాగా పాఠశాల విద్యా శాఖ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇకపై పాఠశాలలు ఉదయం 8 గంటల నుంచి 12.30 గంటల వరకు పని చేయనున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లు, ప్రైవేట్ పాఠశాలలు ఒంటిపూట బడుల్ని తప్పనిసరిగా పటించాలని ఆదేశించింది. మార్చి 15 నుంచి ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలలు పని చేయాలని పేర్కొంది. అయితే మార్చి చివరి వారంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఈ టైమింగ్స్ని కుదించింది తెలంగాణ ప్రభుత్వం. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉదయం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు మాత్రమే పాఠశాలల్ని నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో మార్చి 31 నుంచి ఏప్రిల్ 6 వరకు 11.30 గంటల వరకే స్కూళ్లు నడిచాయి.

## ఉపాధిహామీలో గ్రామంలో 100 మందికి పని కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మంచిర్యాల బ్యూరో, ఏప్రిల్ 7, ప్రజాపాలన :జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద ప్రతి గ్రామంలో 100 మందికి పని కల్పించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సహాయ పంచాయతీ అధికారులతో ప్రగతి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో ప్రతి గ్రామంలో తప్పనిసరిగా 100 మందికి పని కల్పించాలని తెలిపారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు అవసరమైన మొక్కలను నర్సరీలలో సిద్ధంగా ఉంచాలని, పల్లెప్రకృతి వనాలలో మొక్కలకు సమయానుకూలంగా నీరు అందించడం, సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంటి పన్ను, నీటి పన్ను ఇతరత్రా పన్నులను 100 శాతం వసూలు చేయాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లపై చెత్త లేకుండా పర్యవేక్షించాలని, మురుగు కాలువలలో పూడికను ఎప్పటికప్పుడు తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాటిలైట్ ఛానల్ గా మాస్టర్ కీ(అంబేద్కర్ టివి) ఛానెల్

**బహుజనులే మీడియా అధిపతులు కావడానికి సువర్ణావకాశం కల్పించిన మాస్టర్ కీ....**




హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా, బహుజనులను మీడియా అధిపతులుగా చేయాలనే సత్సంకల్పంతో 26 నవంబర్ 2020 న ప్రారంభమైన మాస్టర్ కీ ఛానల్. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా నేడు శాటిలైట్ ఛానల్ గా రూపాంతరం చెందింది.పక్షికి రెక్కలు లేకపోతే ఎగరలేదు..బహుజనులకు .మీడియా లేకుంటే అభివృద్ధి లేదు...అన్న అంబేద్కర్ మాటలే స్ఫూర్తిగా స్నేహా సంస్థలు నెలకొల్పి గత 21 సంవత్సరాలుగా బహుజనాభివృద్ధికి కృషి చేస్తున్నారు డాక్టర్ కటికల శివ భాగ్యారావు.మాస్టర్ కీ శాటిలైట్ ఛానల్ గా మారుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన షరతులను నెరవేర్చడం కోసం బహుజనులందరికి ఛానల్ వాటాలు ఇవ్వడానికి సంకల్పించింది.ప్రతి వాటా 1000 రూపాయల చొప్పున కనీసం 10 కి తక్కువ కాకుండా ఎన్ని వాటాలైన బహుజనులకు ఇవ్వడానికి నిర్ణయించింది.ఒకవేళ వాటాలు అమ్మాలని నిర్ణయించుకుంటే 2025-26 తరువాత మార్కెట్ రేటు ప్రకారం అమ్మి నగదు చేసుకోవచ్చు అని తెలిపారు.ఒకవేళ మీరు స్నేహా మ్యాక్స్ లో సభ్యులై ఉంటే అప్లికేషన్ తో పాటు డిపాజిట్ రసీదు ను పంపాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కటికల శివ భాగ్యారావు తో పాటు మాస్టర్ కీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, మాస్టర్ కీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# చంద్రప్రభ వాహనంపై స్వామివారు



మధిర, ప్రజాపాలన ప్రతినిధి : గిరి ప్రదక్షణ తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6 వ గురువారం ఉదయం నుండి నిత్యపూజలు అనుష్టానము మండపారాధన లు మరియు హోమములు నిర్వహించడం జరిగినది. సాయంకాలం శ్రీ స్వామివారు చంద్రప్రభ వాహనంపై గిరిప్రదక్షిణ గావించడం జరిగినది. అనంతరం స్వామివారికి అమ్మవార్లకు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించడం జరిగినది. రాత్రి జమలాపురం కళాకారులచే భక్త చింతామణి నాటకం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, సూపరింటెండెంట్ బి. శ్రీనివాస రావు ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, మాజీ చైర్మన్ ఉప్పల వెంకట జయదేవ శర్మ, అర్చకులు, సిబ్బంది గ్రామస్తులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యంపై గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఉద్యమం ఉద్ధృతం : నామా

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ దాకా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. యాసంగిలో రైతులు పండించిన వడ్లు కొనేవరకు కేంద్రంపై పోరు ఆపేది లేదని ఆయన చెప్పారు. రెండవ విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రతి రోజు పార్లమెంట్ లోపల, బయట నిరసనలు తెలపటంతో పాటు ఎన్నోసార్లు స్పీకర్ ఓంబిర్లాకు వాయిదా తీర్మానం నోటీసులు ఇచ్చినా, ఆయన ఏనాడూ తమకు సభలో మాట్లాడే అవకాశమివ్వలేదని నామా ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలతో కష్టపడి పండించిన పంటను కొనకుండా ఎఫ్సీఐ రైతుల్ని కష్టాల పాలు చేస్తోందని ఆరోపించారు.దేశంలో ఆహార ధాన్యాల సేకరణపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన జాతీయ విధానాన్ని అవలంభించాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకత్వంలో ఢిల్లీ నుంచి జిల్లాలు, మండలాలు, గ్రామాలు, గల్లీల్లోనూ బీజేపీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తున్నామని నామా నాగేశ్వరరావు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో తెలంగాణ అగ్రపథంలో దూసుకుపోతుంటే ఓర్వలేక అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటున్న కేంద్రానికి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఎంపీ జోస్యం చెప్పారు.

## గవర్నర్ ఆఫీస్కి జరుగుతున్న అవమానం..

(మొదటి పేజీ తరువాయి)

సమాధానం చెబుతానన్న తమిళిసై అలాగే సీఎస్, డీజీపీ, ఇతర అధికారులను వచ్చి వివరణ ఇవ్వవలసినదిగా అభిప్రాయపడ్డారు. గణతంత్ర వేడుకలకు వారు ఎందుకు రాలేదు? ఉగాది వేడుకలకు ఎందుకు రాలేదు? ఇదేనా మర్యాద? అని ఆమె తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. సీఎం సహా అందరినీ ఆహ్వానించాననడానికి ఆధారాలు చూపిస్తానని గవర్నర్ వ్యాఖ్యానించారు. ఇది తమిళిసై సమస్య కాదు, గవర్నర్ ఆఫీస్కి జరుగుతున్న అవమానమని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఢిల్లీ వీధుల్లో తెలంగాణ రైతులు ఉద్యమిస్తారు: కవిత

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ నేపథ్యం భిన్నమైనదన్నారు ఎమ్మెల్సీ కవిత. ఒకప్పుడు నీటి కొరత ఉన్న తెలంగాణలో గత 8 సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ విధానాలతో అద్భుతమైన సాగునీటి వసతులు ఏర్పాటు చేయడంతో పాటు, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. రైతుల నుంచి నీటి పన్ను వసూలు చేయని ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అంటూ స్పష్టం చేశారు. రైతు బంధు పథకంతో ఎకరానికి ప్రతి ఏడాది రూ. పదివేల పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు.






చిత్తూర్ జిల్లా పీలేరు లో జరిగిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి సమావేశంలో మాట్లాడుతున్న పార్స్ సభ్యులు....

## ప్రాణహిత పుష్కరాలు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులతో సమీక్షా సమావేశం



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 07 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఈనెల 13 నుండి 24 వఅకు జిల్లాలోని తుమ్మిడి హెట్టి వద్ద నిర్వహించనున్న ప్రాణహిత పుష్కరాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో గురువారం జిల్లా అదనపు ఎస్పీ అచ్చేశ్వర్ రావు, అదనపు కలెక్టర్ రాజేశం, వరుణ్ రెడ్డి తో కలిసి పుష్కర ఏర్పాట్లకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలలో నిర్వహించనున్న పుష్కరాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుత పుష్కరాలకు ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. దీనికోసం జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు చేసే పనులకు సంబంధించి లక్ష్యాలు నిర్దేశించాలని, వాటిని నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఘాట్ వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సురేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణవాడ జై భారత్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ

### జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 07 (ప్రజాపాలన, ప్రతినిధి) : ప్రజలు వేసవి తాపాన్ని తట్టుకునేందుకు అంబలి పంపిణీ చేయను న్నట్లు బ్రాహ్మణవాడ జై భారత్ సభ్యులు తెలిపారు. వేసవిలో వేడి నుండి ఉపశమనాన్ని పొందేందుకు జై భారత్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ లో అంబలి,, మంచినీళ్ల, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమం నేటి నుండి మే చివరి వారం వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగడే అశోక్,దండ నాయకుల అశోక్, ఎగర్స్ అనిల్ కుమార్, వినోద్ ప్రసాదే( బాబా) వారణాసి మహేష్ శర్మ, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఆసుపత్రులపై కఠిన చర్యలు

### జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.సుబ్బారాయుడు



మంచిర్యాల బ్యూరో, ఏప్రిల్ 7, ప్రజాపాలన :జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరైన ధృవపత్రాలు, అనుమతులు లేని ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా? సుబ్బారాయుడు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేయడం జరిగిందని, ఇందులో సరైన అనుమతులు, ధృవపత్రాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 19 ఆసుపత్రులను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీ కోసం వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, పోలీసు, ఐ.ఎం.ఎ. అధికారులతో కూడిన 5 తనిఖీ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రులను తనిఖీ చేయడం జరుగుతుందని, సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యాలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, సంబంధిత అనుమతులు, ధృవపత్రాలు కలిగి ఉండాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఇష్టపడి చదివితే మీలక్ష్యాన్ని చేరవచ్చు: సువిధ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వెంపటి కోటేశ్వరరావు



వైరా:– తల్లిదండ్రుల ఆశయ సాధనకు విద్యార్థులు కష్టపడాలని,ఇష్టపడి కష్టపడి చదివితే మీ లక్ష్యాన్ని చేరుకోవచ్చని అష్ణుగుర్తి గ్రామానికి చెందిన సువిధా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వెంపటి కోటేశ్వరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని పాలడుగు గ్రామ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని పదవ తరగతి విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా పరీక్ష అట్టలు,పెన్నులు, స్కేళ్లు,పెన్సిల్స్, అందించారు.అనంతరం స్థానిక గ్రామ సర్పంచ్ శీలం రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులంతా మంచి ఫలితాలు సాధించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాక అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ అనంత రెడ్డి జన్మదిన వేడుకలు




మేడిపల్లి, ఏప్రిల్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ కార్పొరేటర్ వై. అనంత రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతన గృహప్రవేశానికి మరియు జన్మదిన వేడుకల్లో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ రావు, కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, బండారు రవీందర్ పాల్గొని కార్పొరేటర్ అనంత రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## హీరో అల్లు అర్జున్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవికుమార్



మేడిపల్లి, ఏప్రిల్ 7 (ప్రజాపాలన ప్రతినిధి): ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదినం సందర్భంగా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రవి కుమార్ అల్లు అర్జున్ నివాసంలో ఆయనను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఉచిత నైపుణ్యత శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవం



మేడిపల్లి, ఏప్రిల్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ ఇంద్రానగర్ కాలనీలో సన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నైపుణ్యత శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ, స్థానిక కార్పొరేటర్ కౌడే పోచయ్య పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మల్లికార్జున్ మాట్లాడుతూ గత 15సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతీ, యువకులకు వారు వారు పనిచేస్తున్న వృత్తుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, కార్పొరేటర్, భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి , టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాద్గుల చంద్రారెడ్డి , పప్పుల అంజిరెడ్డి, యాసారం మహేష్ , కొ ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్ చిలుముల జగదీశ్వర్ రెడ్డి, జవీద్ ఖాన్ కాలనీ పెద్దలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గంగాపుత్ర కమిటీ ఎన్నిక



జన్నారం రూరల్, ఏప్రిల్ 07, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కేంద్రంలో బుధవారం మండల గంగపుత్ర సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మండల నూతన గంగాపుత్ర అధ్యక్షుడు కల్లేడ బూమయ్య అన్నారు, మండలంలో ప్రతి గ్రామాలకు చెందిన గంగపుత్రులు ఈ గంగాపుత్ర సంఘం సభ్యులు ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకోన్నారని అయన అన్నారు, స్థానిక గంగాపుత్ర సంఘం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు మండల గంగాపుత్ర అభివృద్ధికై ఎల్లప్పుడు కృషి చేస్తామని అన్నారు, చెరువులు, కుంటలు, గోదావరి పై చేపలు వేట చేసేటప్పుడు ఎదురవుతున్న సమస్యలు మరియు సంఘ ఇబ్బందులను అధికారుల ప్రజాప్రతినిధుల దృష్టికి తెలిపి పరిష్కారం చేస్తున్నారు, రాష్ట్ర ప్రజలకు పౌష్టికాహారం అందిస్తున్న గంగాపుత్రలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అయన కోరారు, ఈ సమావేశంలో మండల యువజన అద్యక్షుడు పందిరి మహేష్, మండల ఉపాధ్యక్షుడు ఆసంపెల్లి అనిల్, ప్రధాన కార్యదర్శిగా శాఖపురం రవి, కార్యదర్శి శాఖపురం రాజన్న, కోశాధికారి సింధుల్ల భూమేష్, సంయుక్త కార్యదర్శిగా ధర్మాజీ సత్తయ్య, ప్రచార కార్యదర్శి కల్లెడ నరేష్, ముఖ్య సలహాదారులు ఏరుగట్ల మల్లయ్య సలహాదారులు జినుక లచ్చన్న, కల్లెడ భూమయ్య, పళ్ళికొండ రాజన్న, కార్యవర్గ సభ్యులు పళ్ళికొండ గంగన్న, ముచ్చకుర్తి చంద్రశేఖర్, శాఖపురం శంకర్, చిట్యాల భీమేష్, చిట్యాల బాలయ్య, మగ్గిడి గంగయ్య, జినుక రాజ్జన్న, తోకల విజయ్, కల్లెడ రాజన్న,శాఖపురం రాజన్న, ఏరుగట్ల రాజు, తోకల హరీష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ రూలర్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇనిస్ట్యూట్ చిల్కూర్‌లో ఉచిత శిక్షణ ఇవ్వబడును



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 7 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండల కేంద్రము ప్రజా పరిషత్ కార్యాలయంలోసర్వసభ్య సమావేశంలో ఎంపీపీ కృపేష్ మాట్లాడుతూ యువతకు నిరుద్యోగ భృతి చూపించడం కోసం ఎస్బిఐ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహణకు వైస్ వైస్ ఎంపీపీ మంచి రెడ్డి ప్రతాపరెడ్డి ఎంపీడీవో క్రాంతి కిరణ్ పురుషులకు , సీసీటీవీ కెమెరా , సెల్ ఫోన్ రిపేరింగ్ మరియు బైక్ మెకానిక్ నేర్పించుటలో ఉచిత శిక్షణ ఇవ్వబడును.భారతీయ స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ చిల్కూర్ నందు వచ్చే నెలలో (ఏప్రిల్) 11వ తేదీన గ్రామీణ ప్రాంత పురుషులకు మాత్రమే శిక్షణ ఇవ్వబడును ఆసక్తి గలవారు శుక్ర వారము నుంచి అనగా 8వ తేది నుంచి సంస్థ కార్యాలయంలో లేదా క్రింద ఇవ్వబడిన ఫోన్ నెంబర్ల ద్వారా మీ పేరు నమోదు చేసుకోగలరు....అభ్యర్థులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కు చెందిన వారై ఉండాలి.వయోపరమితి: 18 సంవత్సరాల నుండి 45సంవత్సరాల లోపు ఉండాలి శిక్షణా కాలా పరిమితి: 30 రోజులుఅభ్యర్థులు సమర్పించవలసిన ధృవ పత్రములు మెమో . రేషన్ కార్డ్ ఆధార్ కార్డ్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలుబ్యాంక్ పాస్ బుక్అన్ని జిరాక్స్ కాపిలు అందజేయవలను .ఉచిత శిక్షణతో పాటు శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్ వసతి ,ఉచిత భోజన సౌకర్యం మరియు ఉచితముగా యూనిఫాం, టూల్ కిట్స్ ఇవ్వడం జరగుతుంది అని సంస్థ సంచాలకులు . శ్రీధర్ రెడ్డి తెలియజేశారు.వివరములకు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు:8639079122, 9000469130, 9110337182, 9000778300 (ఉ.10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు) పై ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.సంస్థ చిరునామా బీచిల్కూర్, మొయినాబాద్, రంగారెడ్డి జిల్లా నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపిటీసీలు సర్పంచులు అధికారులు ప్రభుత్వ అధికారులు ఇంజనీరింగ్ ఏఈ ఇంద్రసేనారెడ్డిలి ఎంపీడీవో సురేష్ రెడ్డిలిఎంపీటీసీ భరత్ రెడ్డి ఎంపీటీసీలు నాగటి నాగమణి భాస్కర్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు దళితులందరికి ఇవ్వాలి

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్**



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 07 (ప్రజాపాలన, ప్రతినిధి) : తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని మంత్రులు,ఎమ్మెల్యేల, ప్రమేయం లేకుండా జిల్లా కలెక్టర్ కు పూర్తి అధికారాలు ఇచ్చి నిరుపేద దళితులను ఎంపిక చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ గురువారం విలేకరుల సమావేశంలోడిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దుర్గం దినకరన్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో దళితుల సామాజిక స్థితిగతులపై కెవిపిఎస్ సర్వేలు చేస్తుందని, దళిత పేదలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు కాక భూమి ఇల్లు వైద్యం, చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక, ఉపాధి హామీ పథకం లో పనులు ప్రారంభం కాక, దళితులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హామీలైన దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, నిర్మాణానికి ఇచ్చే 3లక్షలు, ఎస్సీ కార్పొరేషన్ రుణాల సబ్సిడీ 342 జీవోను సవరించి,320 ఉచిత కరెంటు అమలు ఉద్యోగ నోటిఫికేషన్లు, తదితర డిమాండ్ల సాధనకై కెవిపిఎస్ పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ నాయకులు వినోద్, బాలాజీ, రామయ్య లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనే వరకు పోరాటం

**జెడ్పి చైర్ పర్సన్ కోవ లక్ష్మి**
**కలెక్టరేట్ ఎదుట టిఆర్ఎస్ నాయకుల నిరసన**



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 07 (ప్రజాపాలన, ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనేవారకు పోరాటం ఆగదని జడ్పీ చైర్పర్సన్ కోవ లక్ష్మి స్పష్టం చేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం కలెక్టరేట్ ఎదుట టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దండే విట్టల్, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప,పార్టీ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కోవ లక్ష్మి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో పంజాబ్ కో న్యాయం, తెలంగాణ రాష్ట్రానికి ఒక న్యాయమా అని కేంద్రాన్ని ప్రశ్నించారు. తెలంగాణపై కేంద్ర సర్కారు తీరుని నిరసిస్తూ పోరాటం కొనసాగుతుందన్నారు. రైతుల కోసం సీఎం కేసీఆర్ పోరాటం ఆగదన్నారు.రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం దేశానికి మంచిది కాదన్నారు. రైతులను ఇబ్బంది పెడితే పోరాటం ఉదృతం చేస్తామని తెలిపారు. కెసిఆర్ ఉచిత కరెంటు ఇస్తుంటే మోడీ మాత్రం మీటర్లు బిగించ మంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులను ఆగం చేయడమే బిజెపి ధ్యేయమన్నారు. సీఎం కేసీఆర్ పాలన చూసి మోడీ కి భయం పుడుతుందన్నారు.దేశమంతా టిఆర్ఎస్ ను కోరుకుంటే మా గతి ఏమి కావాలని బిజెపి నాయకులు భయపడుతున్నారు. తెలంగాణలో రైతుల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశ పెడుతుంటే కేంద్రంలో మాత్రం రైతులను రోడ్ల పైకి తీసుకు వచ్చేలా ఆలోచనలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, జడ్పీటీసీలు అరిగేలా నాగేశ్వర్ రావు, అజయ్ కుమార్, సంతోష్, టిఆర్ఎస్ నాయకులు గంధం శ్రీనివాస్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ ధర్నా



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఏప్రిల్ 07: వికారాబాద్ జిల్లాలో యాసంగి వరి కొనుగోలు ధర్నాలో పాల్గొన్నారు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి గారు మాజీ పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి గారు సర్పంచ్ లు వెంకటరెడ్డి శంకర్ నాయక్ గోవిందు నాయక్ రాజు నాయక్ శంకర్ నాయక్ రాఘవేందర్ రెడ్డి గారు మరియు టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ధర్నా లో పాల్గొనడం జరిగింది.

## గిరిజన రిజర్వేషన్ల కోసం దేవరకొండలో ప్రారంభమైన పాదయాత్ర



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 7 ప్రజాపాలన ప్రతినిధి:దేవరకొండ నుండి ఈనెల మూడో తారీకు మొదలుకొని 9 తారీకు వరకు ఇబ్రహీంపట్నం మీదుగా హైదరాబాద్ కు గన్ పార్క్ పాదయాత్ర సాగుతుందని శ్రీనివాస్ నాయక్ తెలియజేశారు గిరిజన రిజర్వేషన్ 6 శాతం నుండి 12 శాతం వరకు గిరిజన రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ కెసిఆర్ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జనులకు 6 నుండి 12 శాతం వరకు రిజర్వేషన్ పెంచి తన కల్పిస్తానని ఇంతవరకు కల్పించలేని ప్రభుత్వం వెంటనే మీరు రిజర్వేషన్లు ఇస్తానని మాట మార్చిన ప్రభుత్వం వెంటనే గిరిజనులకు మీరు అన్న విధంగా అమలు పరచాలని ? ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ దేవరకొండ నుండి హైదరాబాదు గన్ పార్క్ వరకు ఈ నెల 9వ తారీకు వరకు కొనసాగిస్తామని మాకు ఇచ్చిన మాట అమలు పరచక పోతే ముందు ఉద్యమం తీవ్రతరం చేస్తాం ఈ కార్యక్రమం బంజారా పోరాట కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, గణేష్ నాయక్, గిరిజన విద్యార్థి విభాగం అధ్యక్షుడు వెంకట్, అశోక్ రాథోడ్, రవీందర్, లాలూ, నీలా బాయి, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |
| 2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 2,000/- |
| 5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి | Rs 50,000/- |
| 6. గూడూరు సీతామహాలక్ష్మీ , PARS ఏపీ స్టేట్ ఇంచార్జ్ &CWC మెంబర్ అఖిల భారత అవయవ శరీర దాతల సంఘం వ్యవస్థపకురాలు, SPECT చైర్మన్. | Rs 1,00,000/- |
| 7.మండపాటి పరమానందకుమార్, అంబేద్కర్‌సేవ సమాజం. | Rs 2,000/- |
| 8.బండి ప్రేమ కుమారి, బాపట్ల | Rs 1,000/- |
| 9.నాగేంద్ర నాయక్, PARS కడప,రాజంపేట ఇంజనీర్స్ విభాగం సెక్రటరీ | Rs 1,000/- |
| 10.సీలం విద్యాసాగర్, సెక్రెటరీ & కారెస్పాండెంట్ ఎస్టీ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజ్ చీరాల | Rs 1,000/- |
| 11.కాగిత సుందర దాస్ టీచర్ స్నేహ క్లబ్ ప్రెసిడెంట్ | Rs 1,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 08, ఏప్రిల్ 2022


## దోపిడీ కేంద్రాలు ఈ టోల్ ప్లాజాలు!

కేంద్రప్రభుత్వం టోల్‌గేట్‌ల వద్ద ప్రజలకు ఏ మాత్రం ప్రయోజనం లేని ఫాస్టాగ్ విధానం పేరిట అదనపు భారం మోపుతోంది, పెట్రోలియం ధరలు పెంచుతోంది. ఇవి చాలవన్నట్టు తాజాగా టోల్ రుసుం 10.2శాతం పెంచుతూ (హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ ప్రకారం) ఉత్తర్వులు జారీ చేసింది. నిజానికి టోల్ ఛార్జీలను పెంచాల్సిన అవసరం లేదు. ఎందుకంటే జాతీయ రహదారుల నిర్మాణాన్ని లేదా అభివృద్ధి పనులను బిఓటి (బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్: నిర్మించు నిర్వహించు బదలాయించు) పద్ధతిలో కంట్రాక్టర్లకు ఇస్తారు. కంట్రాక్టరు ముందుగా పెట్టుబడి పెట్టి, ఆ పెట్టుబడిని టోల్ ప్లాజాల ద్వారా తిరిగి వసూలు చేసుకొంటారు. కంట్రాక్టర్ ఏదైనా జాతీయ రహదారిని అభివృద్ధి చేసిన సందర్భంలో ఆ రహదారి నిర్మాణానికి చేసిన వ్యయాన్ని బట్టి టోల్ టాక్సును నిర్ణయిస్తారు. టోల్ టాక్స్ నిర్ణయించడంలో కంట్రాక్టర్ ఆ రహదారి అభివృద్ధి నిమిత్తం చేసిన వ్యయం, వ్యయంపై వడ్డీ, టోల్ గేట్‌ల నిర్వహణకు అయ్యే ఖర్చులను కలుపుకొంటారు. ఉదాహరణకి విజయవాడహైదరాబాద్ రహదారి అభివృద్ధికి రూ.1000కోట్లు కంట్రాక్టరు ఖర్చు చేస్తే, ఆ వెయ్యి కోట్లు తిరిగి వసూలు చేడానికి 15 సంవత్సరాల గడువు పడుతుంది. ఆ వెయ్యి కోట్లకు 15 సంవత్సరాలకు ఎంత వడ్డీ పడుతుందో ముందుగానే లెక్కించి టోల్ రుసుమును నిర్ణయిస్తారు. అందువల్ల టోల్ రుసుమును స్థిరంగా వసూలు చేయాలే కాని మార్కెట్ సూచి ప్రకారం పెంచాల్సిన అవసరం లేదు. కాని కేంద్రప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా ప్రతి ఏడాదికి టోల్ రుసుమును పెంచడం ద్వారా వాహనదారులపై అదనపు భారాన్ని మోపుతోంది. కేంద్రప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తులపై విచ్చలవిడిగా పన్నులు వేయడంతోపాటు టోల్ ప్లాజాలను ఒక ఆదాయ వనరుగా మార్చుకుంది. దేశవ్యాప్తంగా టోల్ రుసులు పెంచిన కేంద్రప్రభుత్వం కంటితుడుపుగా ప్రతి 60 కి.మీ.కి ఒక టోల్ ప్లాజా ఉంటుందని, ఈ కారణంగా టోల్ ప్లాజాల సంఖ్య తగ్గిపోతుందని ప్రకటించింది. వాస్తవంలో టోల్ ప్లాజాల సంఖ్యను ఎప్పటికి తగ్గిస్తుందో తెలియదుకాని, పెంచిన టోల్ రుసుములను మాత్రం తక్షణం అమల్లోకి తీసుకువచ్చింది. ఇక ఫాస్టాగ్ పేరిట కూడా కేంద్రప్రభుత్వం ప్రజలపై భారం మోపి, కార్పొరేట్ సంస్థలకు మేలు చేసింది. 2017 సంవత్సరపు లెక్కల ప్రకారం భారతదేశంలో దాదాపు 25 కోట్లకుపైగా వాహనాలు వున్నాయి. ఈ వాహన యజమానుల చేత ఫాస్టాగ్‌లను ఏర్పాటు చేయించింది. ఫాస్టాగ్‌లకు సంబంధించిన కంట్రాక్టులను ప్రైవేటు బ్యాంకులతోపాటు ఎయిర్‌టెల్, జియో వంటి సంస్థలకు అనుమతించింది. ఈ సంస్థలు ఫాస్టాగ్ సదుపాయం కల్పించినందుకు ఒక్కొక్క వాహన యజమాని నుంచి రూ.100 వసూలు చేయడంతోపాటు, ప్రతి వాహనదారుడు కనీసం తమ ఖాతాలో కనీసం రూ.200లు డిపాజిట్‌గా ఉంచాలన్న నిబంధనను విధించాయి. ఈ ప్రకారం వాహన యజమానులు చేస్తే ఆయా బ్యాంక్‌లు, ఎయిర్‌టెల్ వంటి సంస్థలకు దాదాపు రూ.75 వేల కోట్ల మేరకు ప్రయోజనం చేకూరింది. కొన్ని సంస్థలు డిపాజిట్ రూ.500గా వసూలు చేస్తున్న పరిస్థితిలో ఆయా సంస్థలకు ఆయాచితంగా ఎంత డబ్బు లభిస్తుందో అర్థం చేసుకోవచ్చు. నిజానికి 2004 సంవత్సరానికి ముందువరకు భారతదేశంలో టోల్ విధానం లేదు. 2004లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్వర్ణ చతుర్భుజి పేరిట జాతీయ రహదారుల విస్తరణ కార్యక్రమం చేపట్టింది. నాటి నుంచే ఈ టోల్ విధానం అమల్లోకి వచ్చింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1.4 లక్షల కి.మీ. జాతీయ రహదారులు ఉండగా, ఇందులో 24,996 కి.మీ.కు 7 రూపాయల వంతున టోల్ టాక్స్ వసూలు చేస్తున్నారు. రానున్న అయిదేళ్లలో టోల్‌టాక్స్ పరిధిలోకి 27 వేల కిలోమీటర్లను తీసుకురానున్నట్టు ఇటీవల కేంద్ర ఉపరితల రావాణా మంత్రివర్యులు గడ్కారీ స్వయంగా పార్లమెంటులో ప్రకటించారు. ప్రజలు గమనించాల్సిన మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే జాతీయ రహదారుల అభివృద్ధికి గాను కేంద్రప్రభుత్వం ఇప్పటికే పెట్రోలియం ఉత్పత్తులపై రోడ్ డెవలప్‌మెంట్ సెస్సును విధిస్తోంది. ప్రస్తుతం ప్రజలు ప్రతి లీటరు డీజిల్‌పెట్రోల్ ధరలో 7 రూపాయలను జాతీయ రహదారుల అభివృద్ధికి చెల్లిస్తున్నారు. ఈ సెస్సు ద్వారా కేంద్ర ప్రభుత్వం 201819 సంవత్సరంలో 17 వేల కోట్ల రూపాయలను వసూలు చేసింది. నిబంధనల ప్రకారం ఈ నిధులను రహదారులు అభివృద్ధికి వినియోగించాలి. ఇందుకు విరుద్ధంగా ఈ నిధులను ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వాల టాక్స్ విషయానికి వస్తే ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధానం అమలవుతోంది. తెలుగు రాష్ట్రాల్లో స్కూటర్ల ధరను బట్టి 9శాతం, కార్లలో 10 లక్షల లోపు ధర కలిగిన వాటికి 12 శాతం, 10 లక్షలు ధర దాటిన కార్లకు 14 శాతం రోడ్ టాక్సు వసూలు చేస్తున్నారు. ఒక వాహనం ఉండగా మరో వాహనాన్ని కొంటే అదనంగా రెండు శాతం వసూలు చేస్తున్నారు. ప్రపంచంలో మరే దేశంలో లేనివిధంగా భారతదేశంలో రష్యాఉక్రెయిన్ యుద్ధం పేరిట పెట్రోలుడీజిలు ధరలను దారుణంగా పెంచుతున్నారు. 20142018 ప్రపంచ మార్కెట్లో పెట్రోలియం బారెల్ ధర 50 డాలర్ల కంటే తక్కువ ఉన్న సమయంలో ప్రభుత్వం పెట్రోలుడీజిలు ధరలు తగ్గించకుండా పన్నుల మీద పన్నులు వేసింది. కాని పెట్రోలియం ధర పెరిగినప్పుడు మాత్రం రిటైల్ ధరను యథావిధిగా పెంచుతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వంట గ్యాస్ ధర నాలుగు రూపాయలు, పెట్రోల్ ధర 90 పైసలు పెరిగితే బీజేపీ నేతలు ఖాళీ సిలెండర్లను, ఎడ్ల బండ్లను రోడ్లపైకి తీసుకొచ్చారు. ఇప్పుడు వారు ఆ గతాన్ని మరచి ధరలు పెంచుతున్నారు. అంతేగాక దేశవ్యాప్తంగా ఒకే పన్ను అంటూ కబుర్లు చెప్పిన నేతలు ఆర్థిక అవసరాలు అంటూ పెట్రోలియం ఉత్పత్తుల విషయానికి వచ్చేసరికి మాటమార్చారు. ప్రజలకు ప్రయోజనం కలిగే విధంగా పెట్రోలియం ఉత్పత్తులను కూడా క్రమంగా జిఎస్‌టి పరిధిలోకి తీసుకువస్తామని ప్రకటించినా ఆచరణకు వచ్చేసరికి అదనంగా పన్నులపై పన్నులు విధిస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు.

## దేవుడా, తెలుగు నేలకు ఆ తెగులు వద్దు!



యాదృచ్ఛికమో, సహజమో తెలియదు కానీ, స్వతంత్ర భారతదేశంలో మతతత్వ రాజకీయాల ఉధృతీ, ప్రపంచీకరణలో భాగమైన ఆర్థిక సంస్కరణల ప్రారంభమూ మూడుదశాబ్దాల కిందట ఒకేసారి జరిగాయి. సంస్కరణలు దేశవనరుల భవితవ్యాన్ని, ప్రజల జీవనోపాధులను దెబ్బతీస్తాయేమోనని ప్రజలు సహజంగానే కలవరపడ్డారు. అదే సమయంలో, అట్టహాసపు ప్రపంచీకరణ, మతతత్వాన్ని నిరుత్సాహపరుస్తుందని, దేశంలో ఆధునిక జీవనసరళి ప్రబలి మూర?పు శక్తులు బలహీనపడతాయని ఒక ఆశా కలిగింది. కానీ, ఉదారవాద విధానాలు అన్న పేరు తగిలించుకుని వచ్చిన పరిణామాలు, దేశంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను మరింత పరిమితం చేయడంతో పాటు, ఛాందసాన్ని, పరద్వేషాన్ని, మూఢత్వాన్ని పెంచిపోషించసాగాయి. మతతత్వం, అభివృద్ధి చూడచక్కని జంటగా మారిపోయాయి. గుజరాత్ నుంచి ఉత్తరప్రదేశ్ దాకా ఈ రసాయనిక మిశ్రమం అద్భుత ఫలితాలను సాధిస్తూ వస్తోంది. కర్ణాటకలో తీవ్రమవుతున్న విభజన వాతావరణం చూసి పద్మభూషణ్ గ్రహీత, పారిశ్రామికవేత్త కిరణ్ మజుందార్ షా ఆందోళన చెందారు. వర్తక వ్యాపారాల నుంచి ఒక మతం వారిని నిషేధించడం సమాచార సాంకేతికతలో సిలికాన్ వ్యాలీ అంతటి పేరు తెచ్చుకున్న బెంగళూరుకు మంచిది కాదని ఆమె హితవు చెప్పారు. ఆధునికంగా, హేతుబద్ధంగా ఆలోచించేవారు, సమాజం సమ్మిశ్రితంగా ఉండాలనుకునేవారు కార్పొరేట్లలో కూడా ఉంటారు. రాహుల్ బజాజ్, అజీమ్ ప్రేమ్‌జీ, శివనాడార్ వంటి వాణిజ్యవేత్తలు కొంత భిన్నంగా కనిపిస్తారు. కానీ, దేశంలోని అన్ని రంగాలలోనూ వ్యాపించి ఉన్న భయం కారణంగా, గొంతులు పెగలడం లేదు. కిరణ్ షా అట్లా మాట్లాడేసరికి, ఒక్క కుదుపు వచ్చినట్టయింది. ఆమెను కాంగ్రెస్ మనిషి అని ఆరోపించి, వివాదానికి ముగింపు పలికామని బిజెపి సంతోషించింది కానీ, అది అట్లా ముగిసిపోకపోవచ్చు. ఆర్థికరంగం నుంచి అసమ్మతులు క్రమంగా పెరిగిపోవచ్చు. ఒకరిని చూసి మరొకరికి ధైర్యం కలగవచ్చు. అధికార బలం, వీధి బలం కలిస్తే ఇక దానికి తిరుగుండదని సామాజిక శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. అటువంటి వాతావరణం కర్ణాటకలో ఏర్పడింది. కొన్ని విద్వేషబృందాలు సమాజంలో అలజడి సృష్టిస్తాయి. ఆ అలజడిని ప్రభుత్వం సమర్థించడమో, ఖండించకుండా మౌనం వహించడమో చేస్తుంది. ప్రభుత్వం తనంతట తను కూడా కొన్ని విభజన వాద చట్టాలు చేయడం, నిర్ణయాలు తీసుకోవడం చేస్తుంది. ఈ చర్యలు, చట్టాలు ఆ రాష్ట్రానికి పరిమితమైనవిగా కనిపిస్తాయి. అట్లాగే, కొన్ని హింసాత్మక సంఘటనలు స్థానికమైనవి. కాకపోతే, వాటి ప్రభావం దేశమంతటా ఉంటుంది. కర్ణాటకలో హిజాబ్ వివాదం వెనుక ఉత్తరప్రదేశ్ ఎన్నికలలో లబ్ధిపొందే ఆలోచన ఉన్నదన్న విమర్శలు విన్నాము. కాదు, తమ వ్యతిరేకులకే ఆ ఆలోచన ఉన్నదని బిజెపి నాయకురాలు ఉమాభారతి అన్నారు. ఇప్పుడు హలాల్, అజాన్ అంశాలు వచ్చే ఏడాది జరగవలసిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వివాదంగా మారాయన్నది కనిపిస్తూనే ఉన్నది. హిందూ దేవాలయాల బయట ముస్లిమ్ వ్యాపారులను అనుమతించకూడదని ఒక వివాదం. తీరప్రాంత కర్ణాటకలో అయితే, ముస్లిమ్ వ్యాపారులపై బహిష్కరణ కొనసాగుతున్నది. వైనారిటీల జీవనోపాధుల మీద ప్రభావం వేసే నిర్ణయాలు కొంత కాలంగా జరుగుతున్నాయి. గోవుల పరిరక్షణ కోసం ఉద్దేశించిన చట్టం, మొత్తంగా అన్ని రకాల మాంసం వ్యాపారాన్ని దెబ్బతీసి లక్షలాది మంది ఉపాధిని ప్రభావితం చేసింది. ఇటువంటి పరిణామాలను దృష్టిలో పెట్టుకుని కిరణ్ షా ఆ వ్యాఖ్యలు చేశారు. ఆసియాలోనే పేరుపొందిన ఫార్మా సంస్థ అధిపతి అయి ఉండీ, ఆమె చిరు వ్యాపారుల, ఉపాధుల వారి మనుగడ సమస్యను ప్రస్తావించడం విశేషమే.

మజుందార్ షాకు బిజెపి ఐటి విభాగం సారథి అమిత్ మాలవీయ చెప్పిన సమాధానం ఆసక్తికరంగా ఉన్నది. "కర్ణాటకలో ప్రస్తుతం ఉన్న వాతావరణం కారణంగా వాణిజ్య వాతావరణం దెబ్బతింటుందని అంటున్నారు. ఒకప్పుడు రాహుల్ బజాజ్ గుజరాత్ గురించి కూడా ఇట్లాగే వ్యాఖ్యానించారు. ఇప్పుడు వెళ్లి చూడండి, ఆటోమొబైల్ రంగంలో గుజరాత్ అగ్రస్థానంలో ఉన్నది". నాటి గుజరాత్, నేటి కర్ణాటక తరహా వాతావరణమే వ్యాపారరంగానికి చోదకంగా పనిచేస్తుందని ఆయన చెబుతున్నారా? లేక, సామాజిక ఉద్రిక్తతలకు ఆర్థికాభివృద్ధికీ సంబంధం లేదంటున్నారా? అదే నిజమైతే, కార్మికులు, రైతులు చేసే ఆందోళనల వల్ల, ప్రజా ఉద్యమాల వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని ఇంతకాలం చెబుతున్న మాటలన్నీ వట్టివేనా? చేస్తున్న నిర్బంధాలన్నీ అకారణమేనా? కిరణ్ షా చెప్పిన కారణం కాదు కానీ, రవీశ్ నరేశ్ అనే ఐటి రంగ యువ పారిశ్రామికుడు, బెంగళూరులో స్టార్టప్‌లు పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఎంతో ఆదాయాన్నిస్తున్నాయి కానీ, సరైన మౌలిక సదుపాయాలు లేవని, గ్రామీణ ప్రాంతంలోని రోడ్ల కన్న అధ్వాన్నమయిన రహదారులు, కరెంటు కోతలు బాధిస్తున్నాయని ట్వీట్ చేశారు. దానికి తెలంగాణ రాష్ట్ర ఐటి మంత్రి కె.టి.ఆర్ ఉత్సాహంగా స్పందించారు. పెట్టేబేడా సర్దుకుని హైదరాబాద్ రమ్మని, తమ దగ్గర పారిశ్రామికంగాను, సామాజికంగానూ మంచి మౌలిక సదుపాయాలున్నాయని ఆహ్వానించారు. ఐటి అభివృద్ధికి తమ దగ్గర ఉన్న తారకమంత్రాలు, నూతన ఆవిష్కరణలు, మంచి సదుపాయాలు, సమ్మిశ్రిత ఎదుగుదల అని చెప్పారు. ఈ సమ్మిశ్రితత్వం బిజెపి విధానాలపై విమర్శ అని చెప్పనక్కరలేదు. దానికి కర్ణాటక కాంగ్రెస్ నాయకుడు శివకుమార్, వచ్చే ఏడాది తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడతామని, అప్పుడు తమతో పోటీపడమని సవాల్ విసిరారు. అభివృద్ధిలో పోటీపడదామని, హిజాబ్, హలాల్ వంటి విషయాలలో కాదని కెటిఆర్ అన్నారు. తరువాత, కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై కూడా ట్వీట్ల సంవాదంలోకి దిగారు కానీ, ఆయన ప్రత్యేకంగా చెప్పిందేమీ లేదు. కిరణ్ షా చేసిన వ్యాఖ్యలకు కొనసాగింపుగా, కర్ణాటకపై పొరుగు రాష్ట్రం ప్రముఖుడి నుంచి ప్రస్ఫుటమైన విమర్శ రావడం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. తెలంగాణ రాష్ట్ర అధికారపార్టీ కేంద్రంతో ఎంత మేరకు పోరాడగలదన్న సందేహాలు ఇప్పటికీ ఉన్నాయి కానీ, ఒక స్పష్టమైన విధానపరమైన విమర్శ చేయడం ప్రత్యేకంగా గుర్తించవలసిన విషయం. హైదరాబాద్‌లో సాపేక్షంగా నెలకొని ఉన్న సామరస్య వాతావరణాన్ని ఆర్థికాభివృద్ధికి సానుకూలతగా ఉపయోగించుకోవాలనుకోవడం మంచి ఆలోచనే. అప్పుడు ఆ సానుకూలత ఆవశ్యకతే, సామరస్యాన్ని గ్యారంటీ చేస్తుంది. కెసిఆర్ మీద ఎన్ని విమర్శలైనా చేయవచ్చును కానీ, తమ రాజకీయ అవసరాలకోసమైనా సరే, సమ్మిశ్రిత సామాజిక వాతావరణాన్ని కొనసాగించడం మీద పట్టింపుతో ఉన్నారు. ఒక దశలో, ఎవరి పరిధులలో వారు ఉండగలిగితే, తనకు అవసరమైన ప్రతిపత్తి తనకు మిగిల్చితే, భారతీయ జనతాపార్టీతో స్నేహం చేసి కేంద్రప్రభుత్వంలో భాగస్వామ్యం పొందాలని కెసిఆర్ ఆశించారని అప్పట్లో అనుకున్నారు. అటువంటి పొందిక సాధ్యం కాదని అర్థమైంది కాబోలు, ఈ మధ్య కాలంలో నిలకడైన వ్యతిరేకతను ప్రకటిస్తున్నారు. అయితే, కెసిఆర్‌ది ఆధునిక లౌకికవాదం కాదు. సాంప్రదాయ సామరస్య వాదం. అయోధ్యకు పోటీగా యాదాద్రి కట్టి, పండుగలు పూజలు యజ్ఞాలు చేసి తెలంగాణలోని మెజారిటీ మతస్థులకు వేరే మతవాద ఆకర్షణలు లేకుండా జాగ్రత్త పడతారు. కానీ, ఆ చాకచక్యాలు ఎక్కువ కాలం పనిచేయవు. తెలంగాణలో కూడా చాపకింద నీరులా పరమతద్వేషాలు, అసహనాలు, విభజనను తీవ్రం చేసే వివాదాలు పెరుగుతున్నాయి. ఆదమరిస్తే, చాపకింద నీరు కుర్చీలకిందికి వస్తుంది. ఆర్థిక వృద్ధి కోసం సహజీవన వాతావరణాన్ని కూడా ఒక షరతుగా భావిస్తున్న కెటిఆర్ కూడా ఈ అంశం మీద దృష్టి పెట్టాలి. భారతీయ జనతాపార్టీకి దక్షిణాది కొరకరాని కొయ్య అనుకుంటే, అందులో కర్ణాటక కొంత మినహాయింపు. ఇప్పటి దాకా ఒక్కసారి కూడా ఆ రాష్ట్రంలో బిజెపి సొంతంగా మెజారిటీ సాధించలేకపోయింది. అధికారంలోకి వచ్చిన రెండుసార్లూ ఇతర పార్టీలలో చీలికల వల్లా, ఫిరాయింపుల వల్లా మాత్రమే రాగలిగింది. అందుకే, 2023లో సొంతంగా రావాలన్న ప్రయత్నం చేస్తున్నది, అందులో భాగంగానే కర్ణాటక పరిణామాలు. కర్ణాటకలోని ఉక్కపోతను భరించలేక, అక్కడి పరిశ్రమలు తెలంగాణకో, ఆంధ్రప్రదేశ్‌కో తరలివస్తే సరే. కానీ, కర్ణాటకలోని నేటి భావ, సామాజిక వాతావరణమే తెలుగు రాష్ట్రాలకు సోకితే? అంత భయంలో, అంతటి ద్వేషంతో బతకగలమా? తలచుకుంటేనే భయం పుడుతుంది. బసవణ్ణ పుట్టిన నేల, సాహిత్య, నాటక సంస్కారాలు వెల్లివిరిసిన నేల కదా కర్ణాటక!

## చక్కెర తగ్గించి, ఇథనాల్ ఉత్పత్తి పెంచాలి!

ఆంధ్రప్రదేశ్‌లో చక్కెర పరిశ్రమ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటూంది. దశాబ్దాల క్రితం స్థాపించబడిన పెద్ద చక్కెర ఫ్యాక్టరీలు కూడా కొన్ని మూతబడ్డాయి. మొత్తం 30 ఫ్యాక్టరీలకుగానూ పది ఫ్యాక్టరీలే నడుస్తున్నాయి. తాండవ, ఏటికొప్పాక, బొబ్బిలి మున్నగు సహకార చక్కెర ఫ్యాక్టరీలతోపాటు చల్లపల్లి, కొవ్వూరు, మయూర మున్నగు ప్రైవేట్ ఫ్యాక్టరీలు మూతబడ్డాయి. గతంలో చక్కెర రంగంలో ప్రముఖ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ నేడు చాలా దిగువ స్థాయికి చేరుకుంది. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినపుడు మన రాష్ట్రంలో చెఱకు సాగు ఖర్చు అత్యధికంగా ఉండటం దీనికి ఒక కారణమైతే, రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం, చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యాల నిష్క్రియాపరత్వం మరికొన్ని కారణాలు. నిజానికి ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం చక్కెర రంగం పట్ల కొంత సానుకూల వైఖరి కనబరుస్తోంది. చెరకు రసం నుంచి నేరుగా ఇథనాల్ ఉత్పత్తి చేయటానికి కేంద్రప్రభుత్వం, ఆర్థిక సహాయ సంస్థలు, బ్యాంకులు ప్రోత్సకాలను అందిస్తున్నాయి. వీటిని సక్రమంగా వినియోగించుకోగలిగితే మన రాష్ట్రంలో మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలు తిరిగి పనిచేస్తాయి. రైతుల బకాయిలు చెల్లించడంతోపాటు చెఱకుసాగు గిట్టుబాటయ్యేందుకు అవకాశాలు ఉన్నాయి. మనదేశ ఆర్థిక రంగంలో చక్కెర పరిశ్రమకు ప్రముఖ పాత్ర ఉంది. 365రోజులు పుష్కలంగా సూర్యరశ్మి, సారవంతమైన భూమి, నీటి వనరుల లభ్యత, కష్టించి పనిచేసే రైతాంగం... ఇలా చెఱకు సాగుకు అత్యంత అనుకూలత ఉంది. ఈ రంగం 5 కోట్ల చెఱకు రైతు కుటుంబాలకు, 5 లక్షల మంది కార్మికులకు నేరుగా జీవనోపాధిని కలిగిస్తోంది. ఇంతేగాక చెఱకు రవాణా, పంచదార రిటైల్ అమ్మకాల వలన పరోక్షంగా కొన్ని లక్షలమందికి ప్రయోజనం చేకూరుతూంది. 732 చక్కెర ఫ్యాక్టరీలతో సాలుకు 339లక్షల టన్నుల పంచదారను ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉంది. పంచదార, ఆల్కహాల్, స్వీట్లు మున్నగు మొత్తం ఉత్పత్తుల విలువ దాదాపు రూ.80వేల కోట్లు ఉంటుందని అంచనా. 2017లో 4.2 శాతంగా ఉన్న పెట్రోలులో ఇథనాల్ కలిపే ప్రక్రియ 2022 నాటికి 10శాతానికి, 2025 నాటికి 20శాతానికి చేరాలని కేంద్రం తాజాగా నిర్ణయం తీసుకొంది. చక్కెర జ్యూస్ నుంచి నేరుగా ఇథనాల్ తయారీకి ప్రాధాన్యతను ఇస్తుంది. ఆవిధంగా ఉత్పత్తి చేయటానికి అవసరమైన మెషినరీ స్థాపనకు ప్రోత్సాహకాలను, తక్కువ వడ్డీతో ఋణపరపతిని ఇచ్చేందుకు నిర్ణయాలు తీసుకొంది. ఈ పద్ధతిని అనుసరించడం వల్ల చక్కెర ధరల్లోను, మిగుల్లోను హెచ్చుతగ్గులు లేకుండా సాఫీగా చెఱకు సాగు, పంచదార–ఇథనాల్ ఉత్పత్తి బ్రెజిల్‌లో వలే జరిగిపోయే అవకాశం కలుగుతుంది. ప్రస్తుతం మన రాష్ట్రంలో బొబ్బిలితో సహా పలు సహకార చక్కెర ఫ్యాక్టరీలు చెఱకు సరఫరా చేసిన రైతులకు బకాయిలు చెల్లించటం లేదు. వాస్తవంగా షుగర్ కేన్ కంట్రోల్ ఆర్డరు ప్రకారం ఫ్యాక్టరీకి రైతు సప్లయి చేసిన 15 రోజుల్లోగా పైకం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ, సంవత్సరాలు గడిచిపోతున్నా రైతుల బకాయిలు కొనసాగుతూనే వున్నాయి. జనవరి 3, 2014న చెఱకు రైతుల బకాయిలు చెల్లించటానికి చక్కెర ఫ్యాక్టరీలకు వర్కింగ్ క్యాపిటల్‌కు అదనంగా కొంత ఆర్థిక సహాయాన్ని వడ్డీలేకుండా అందించాలని కేంద్రం ఉత్తర్వులు జారీచేసింది. ఈ పథకం కింద కేంద్రం రూ.6,485 కోట్లను ఫ్యాక్టరీలకు అందించింది. ఈ మొత్తం పైన ఐదేళ్లకు అయ్యే వడ్డీని కేంద్రం షుగర్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి తనే భరిస్తుంది. ఈ పథకంతోపాటు, లోగడ చెఱకు బకాయిలను తీర్చడంతోపాటు, ప్రస్తుత సీజన్‌లో సాఫీగా చెఱకు ధరను రైతులకు అందించేందుకు తక్కువ వడ్డీతో ఋణాలను కూడా అందిస్తుంది. ఈ పథకం కింద ఖర్చు చేసిన దానికి ఒక సంవత్సరంపాటు వడ్డీని కేంద్రం భరిస్తుంది. ఇప్పటివరకు చక్కెర ఫ్యాక్టరీలు పంచదారతోపాటు ఇథనాల్‌ను, ఆల్కహాల్‌ను తయారుచేస్తూ ఉన్నాయి. అందువల్లనే పంచదార ఉత్పత్తి, మిగులు–తరుగు మరియు చెఱకు ధరల్లో హెచ్చుతగ్గులు తరచుగా జరుగుతున్నాయి. అలాకాకుండా నేరుగా చెఱకు జ్యూస్ నుంచి ఇథనాల్‌ను తయారుచేసే ప్రక్రియ వేగవంతమైనపుడు ఈ సమస్య ఎదురవ్వదు. విదేశాల నుంచి పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతులపైన పెట్టే ఖర్చు తగ్గుతుంది. ఫ్యాక్టరీలకు లాభం చేకూరుతూ, చెఱకు రైతులకు సకాలంలో చెల్లింపులు జరుగుతాయి. మన దేశంలో సగటున వార్షికంగా 260 లక్షల టన్నుల పంచదార అవసరం ఉంది. దాదాపు 300లక్షల టన్నులపైన పంచదార ఉత్పత్తి అవుతున్నది. కావున బ్రెజిల్‌లో వలే పంచదార ఉత్పత్తిని తగ్గిస్తూ ఇథనాల్ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# పోరాటాల గడ్డ తెలంగాణ అడ్డా

**పోరాటంతోనే రాష్టాన్ని సాధించుకున్నాం**

**రైతులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకోబోము**

**రైతుల పోరులో న్యాయం జరిగే వరకు పోరు ఆగదు**

**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**





వికారాబాద్ బ్యూరో 07 ఏప్రిల్ ప్రజా పాలన : పోరాటాల గడ్డ తెలంగాణ అడ్డా అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పోరాటంతోనే రాష్టాన్ని సాధించుకున్నామని పేర్కొన్నారు. రైతులకు అన్యాయం జరుగుతుంటే చూనస్తూ ఉరుకోబోమని హెచ్చరించారు. రైతుల పోరులో న్యాయం జరిగే వరకు పోరు ఆగదని స్పష్టం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తా సమీపంలో కేంద్ర వెుండి వైఖరికి నిరసనగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వికారాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. వరి కంకుల చేత బట్టి నిరసన తెలిపిన మంత్రి సబితా రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగిలో పండించిన వరి పంటను కొనాలని డిమాండ్ చేనస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టిఆర్ చౌరస్తా లో చేపట్టిన మహా ధర్నాలో పాల్గొన్న విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన జరుగుతున్న మహా ధర్నాలో జడ్పీ చైర్ పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, పట్నం నరేందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ విజయ్ కుమార్, జిల్లాలోని ఎంపీపీ లు, జడ్పీటిసి లు, మునిసిపల్, మార్కెట్, సొసైటీ ల చైర్మన్లు, పార్టీ అధ్యక్షులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, రైతు బంధు నేతలు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్క పిలుపుతో నేడు తెలంగాణలో గులాబీ దండు కదిలిందని స్పష్టం చేశారు. కేంద్రంలో ఉన్న చెవిటి ప్రభుత్వానికి తెలంగాణ రైతుల గోస పట్టడం లేదని విమర్శించారు. కేంద్రానికి వ్యతిరేకంగా నేడు రాష్ట్రంలో ఊరు, వాడ దద్దరిల్లుతుందని చెప్పారు. 7 ఏళ్లుగా ఒక్కో మెట్టు ఎక్కుతూ ముఖ్యమంత్రి అభివృద్ధి చేనుకుంటూ ముందుకు సాగుతున్నారు. కేంద్రంతో పేచీ వద్దనుకొని ఉంటే అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారు. 7 మండలాలు ఆంధ్రాలో కలిపితే కేంద్రాన్ని ఎంతగా అడిగిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరంకు పోలవరం లాగా జాతీయ హెూదా ఇవ్వమని వంద సార్లు మోడీ వద్దకు వెళ్లి విన్నపాలు చేసిన కనికరించలేదన్నారు. పాలమూరు రంగారెడ్డి కి అయిన జాతీయ హెూదా ఇవ్వమంటే ఇవ్వటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్టం మీద ఈర్ష ద్వేషం పెంచుకొని కేంద్రం శకుని లాగా వ్యవహరిస్తోందని దెప్పిపొడిచారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం బలోపేతం కావాటానికి ముఖ్యమంత్రి అనేక చర్యలు తీసుకున్నారు. 24 గంటలు విద్యుత్ తో సహా పంట పెట్టుబడి సహాయం, విత్తనాలుఎరువులు అందుబాటులో ఉంచటం, నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పిడి యాక్ట్ పెట్టి వ్యవసాయ బలోపేతం కావాటానికి అనేక చర్యలు తీసుకున్నాం. మిషన్ కాకతీయ తో చెరువులు, కుంటలలో పూడిక తీత తీయటం తో ప్రస్తుత ఎండాకాలం లో కూడా చెరువుల్లో నీరు ఉంది. వర్షం పడుతుంది అంటే నాడు రైతులు అప్పు కోసం తిప్పలు పడుతుండే. ప్రపంచంలో ఎక్కడకు లేని విధంగా ఎకరాకు 10 వేలు రైతు బంధు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మనది. అటు చినుకులు ఇటు అకౌంట్ల లో డబ్బులు పడుతున్నాయి. రైతు చనిపోతే గుంట భూమి ఉన్న 14 రోజుల్లో రైతు భీమా అందిస్తున్న ప్రభుత్వం. నోట్ల రద్దుతో సామాన్యులకు ఆర్థిక ఇబ్బందులు సృష్టించారు. నల్లధనం వెలికితీసి ఒక్కొక్కరి అకౌంట్ లో 15 లక్షలు వేస్తామన్న మోడీ 15 రూపాయలు కూడా వేయలేదు. రైతులకు రుణమాఫీ చేయరు కానీ బడా బడా వ్యాపార వేత్తల రుణాలు మాఫీ చేసి, బ్యాంకులను ముంచిన వారిని దేశం దాటించారు. కేంద్రం కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ ఆదాని, అంబానీ ల ఆస్తులు పెంచారని విమర్శించారు. కేసీఆర్ మాత్రం ఇచ్చిన మాట ప్రకారం రైతుల రుణాలు మాఫీ చేస్తున్నారు. మొదటి దఫాలో 25 వేలు, రెండవ సారి 50 వేలు త్వరలో 75 వేలు మాఫీ చేయబోతున్నాం. ఎఫ్ సి ఐ ద్వారా పంటలు కొనాలని ఉన్న కేంద్రం కొనటం లేదు. గతంలో పంట కొనుగోలు ప్రభుత్వాలు పట్టించుకోలేదు, కానీ రైతు కష్టం విలువ తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంట కొన్నారు. తెలంగాణ రాష్టం ఏర్పడిన తరువాత 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే, నేడు 3 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతుంది. పంజాబ్ లో రెండు పంటలు కొని తెలంగాణ కు అన్యాయం చేస్తుంది కేంద్రం. కేంద్రం వ్యాపార ధోరణి తో వ్యవహరిస్తుంది. కేంద్ర మంత్రి నూకలు తినమని తెలంగాణ ను అవమానిస్తున్నారు. ఆత్మాభిమానం, ఆత్మ గౌరవం అనే నినాదాలతోనే రాష్టాన్ని సాధించాం. అవమానిస్తే ఊరుకోం. మోడీ ప్రభుత్వం మెడలు వంచి వడ్లు కొనేల చేస్తాం. పంజాబ్ లో మొదటి పంట గా బియ్యం, రెండవ పంటగా గోధుమలు కొంటారా గోదామ విండి కొంటారా. తెలంగాణ అంశంలో కిరికిరి ఎందుకు. 80 శాతం రైతన్న మీద రాష్టం ఆధారపడుతుంది. దేశానికి వెన్నెముక అయిన రైతుల పట్ల కేంద్రం అనేక ఇబ్బందులు సృష్టిస్తుంది. బోర్లకు మీటర్లు పెట్టాలని చూస్తే రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. రేపు ప్రతి ఇంటి ముందు నల్ల జెండా ఎగురవేసి నిరసన తెల్పాలి. ఈ నెల 11న ఢిల్లీ నడివిధుల్లో గర్జిస్తాం...తెలంగాణ రైతుల పక్షాన పోరాడతాము. నాడు ముఖ్యమంత్రి వరి వద్దంటే వేయమని బీజేపీ నేతలు రెచ్చగొట్టారు. నేడు రైతులు కష్టాల్లో ఉంటే మొఖం చాటేసారు. తెలంగాణలో టీఆరెస్ తప్ప వేరెవరికి అవకాశం ఉండదు. మా రాష్ట్రంలో పథకాలు బీజేపీ పాలిస్తున్న రాష్టాల్లో ఉన్నాయా గుజరాత్ లో అయిన అమలు చేనస్తున్నారా. గుజరాత్ గులాములుగా వ్యవహరిస్తున్న బీజేపీ నేతలను ఎక్కడికక్కడ నిలదియాలి.

## టీపీసీసీ పిలుపునిచ్చిన విద్యుత్ సౌద ముట్టడికి భారీగా తరలి వెళ్లిన పట్నం కాంగ్రెస్ శ్రేణులు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 7 ప్రజాపాలన ప్రతినిధి : పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డీజిల్ పెట్రోల్ వంటగ్యాస్ ధరలను నియంత్రించాలని రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై రేవంత్ అన్న తో కలిసి విద్యుత్ సౌధ వరకు జరిగిన ర్యాలీ లో పాల్గొనడం జరిగింది... ఈ సందర్భంగా లికాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిలుక మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూలి.... పెంచిన విద్యుత్ ఛార్జీల తో పేద ప్రజలు అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని డీజిల్ పెట్రోల్ వంటగ్యాస్ ధరల తో సామాన్య మానవుడు బతికే పరిస్థితి లేదని మరియు నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యుడి బతుకు ప్రశ్నార్ధకంగా మారిందని తెలియజేశారు.. రైతులు పండించిన ప్రతి గింజను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు.. టిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాల ద్వంద్వ వైఖరిని ప్రజలు గ్రహించాలని చెప్పారు. పెంచిన ధరలను తగ్గించకపోతే ప్రజాక్షేత్రంలోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణకు సిద్ధం అవుతుందని ప్రభుత్వాలకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కొంద్రు ప్రవీణ్..యువజన కాంగ్రెస్ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి..పోలోమోని రామ కృష్ణ యాదవ్.. రమేష్ రెడ్డి.. శశిధర్ రెడ్డి.. లింగం గౌడ్. కిరణ్. సాయి. అరుణ్. గుర్రం రాఘవేందర్ రెడ్డి.. నాని తో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నాలో పాల్గొనడం జరిగింది.

## అక్రమ లే అవుట్లపై చర్యలు తీసుకోండి

**బిజెపి నాయకులు పట్టెం విష్ణు కళ్యాణ్ డిమాండ్**




బెల్లంపల్లి ఏప్రిల్ 7 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా తాండూర్ గ్రామపంచాయతీ పాలక వర్గానికి చిత్తశుద్ధి ఉంటే అక్రమ లేఅవుట్ల పై చర్యలు తీసుకొని, అమాయక ప్రజలు మోసపోకుండా, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగకుండా, చూడాలని తాండూరు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి విష్ణు కళ్యాణ్ డిమాండ్ చేశారు. గురువారం నాడు తాండూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టెం విష్ణుకళ్యాణ్ మాట్లాడుతూ తాండూర్ గ్రామపంచాయతీలో అడ్డగోలుగా అక్రమ లేఅవుట్లు వెలుస్తుంటే, ఎలాంటి చర్యలు తీసుకోని గ్రామ పంచాయతి పాలక వర్గం, ప్రభుత్వ ఆదాయానికి నష్టం వస్తుందని, ఇప్పుడు ఎంఆర్వోను చర్యలు తీసుకోవాలని కోరటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో బీజేపీ ఆధ్వర్యంలో అక్రమ లే అవుట్లపై ఎంపీడీఓ కు ఫిర్యాదు చేయగా, ఎంపీ డివో, తాండూర్ పంచాయతీ కార్యదర్శి కి చర్యలు తీసుకుని, నివేదిక ఇవ్వాలని మెమో ఇవ్వగా, గ్రామపంచాయతీ పాలక వర్గం, ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. తాండూర్ గ్రామ పంచాయతీ పాలక వర్గానికి చిత్తశుద్ధి ఉంటే అక్రమ లే అవుట్లపై చర్యలు తీసుకుని, అమాయక ప్రజలు మోసపోకుండా, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగకుండా, చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు మద్దిబోయిన సతీష్ కుమార్, ఎస్టీ మోర్చా నాయకుడు అరికెల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవతలను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదు : బీజేపీ యువనేత బీపీ నాయక్



బోనకల్, ఏప్రిల్ 7 ప్రజా పాలన ప్రతినిధి: హిందూ దేవతలను కించపరిచి అవమాన పరిచినట్లు గా మాట్లాడితే సహించమని బీజేపీ యువనేత బీపీ నాయక్ తన కార్యాలయంలో మాట్లాడుతూ బుధవారం అలీగడ్ ముస్లిం యూనివర్సిటీ లో డా. జితేంద్ర కుమార్ విద్యార్థులకు ప్రజెంటేషన్ ఇస్తూ హిందూ దేవతలను కించపరుస్తూ, హిందువుల మనోభావాలను గాయపరిచే విధంగా మాట్లాడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై నాయక్ మాట్లాడుతూ ఇలాంటి ప్రబుద్ధులు వల్లే మతకలహాలు పెరుగుతాయని, హిందూ ధర్మాన్ని హిందూ దేవతలను అవమానపరిచినా , కించపరిచినా హిందువుల మనోభావాలు ఇంచు తగ్గినా ఊరుకోబోమని, ఇలాంటి వ్యక్తికి తక్షణమే కఠినంగా శిక్షించాలని, అలాంటి కళాశాలను కూడా బ్లాక్ లిస్టులో పెట్టాలని ప్రభుత్వాలను భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

## గిరిజన రిజర్వేషన్ సాధన ఉద్యమానికి అందరూ కలిసి రావాలి

**తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మా నాయక్ పిలుపు**




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 7 ప్రజాపాలన ప్రతినిధి : తుర్కయంజాల్ తెలంగాణ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ లొ ఆ సంఘం కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మా నాయక్, జిల్లా కన్వీనర్ పి.శ్రీనునాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ..గిరిజనులకు రాజ్యాంగ బద్దంగా పెంచాల్సిన రిజర్వేషన్లను బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ గిరిజనులను మోసం చేస్తున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం అధికారణ 16(4)ప్రకారం గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం 6 నుండి 10 శాతానికి రిజర్వేషన్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయాలని, దీనిని సుప్రీం కోర్టులో సైతం కొట్టి వేయకుండా రాజ్యాంగం 9 వ షెడ్యూల్ లో చేర్చేందుకు కేంద్రం పార్లమెంటులో చట్టం చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్టం ప్రభుత్వం కూడా పంపిన తీర్మానం బాగాలేదని గానీ, కొత్తగా పంపమని గానీ చెప్పకుండా రాష్టం నుండి తీర్మానమే రాలేదని కేంద్రం గిరిజన శాఖా మంత్రి పార్లమెంటులో చెప్పడం మోసపూరితమని విమర్శించారు. ఇప్పటికే గత 8 సంవత్సరాలుగా గిరిజనులు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తీవ్రంగా నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. 80 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ లోపు రిజర్వేషన్ పెంచకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. రిజర్వేషన్ సాధన ఉద్యమంలో రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలో ఉన్న గిరిజనులు, గిరిజన సంఘాలు ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు. పోడు భూములకు వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరంఈకార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు రాజు నాయక్ బాణావత్ శ్రీనునాయక్. పాండునాయక్ . హిరునాయక్. ముడావత్ శ్రీనునాయక్ నేనావత్ శ్రీనునాయక్ తరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి కిషన్రెడ్డి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 7 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజక ముద్దు బిడ్డ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డి తనయుని తెరాస రాష్ట్ర యువనాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన తెరాస ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ యువజన మరియు విద్యార్థి విభాగం నాయకులు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, శాలువాతో బోకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు జెడ్ పి టి సి లు, ఎంపీటీసీలు, మండల సర్పంచులు మండల సర్పంచ్ కార్యకర్తలు అభిమానులు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ పొందడం మరింత సులభతరం..




పాలేరు ఏప్రిల్ 7 ప్రజాపాలన ప్రతినిధి :చట్ట ప్రకారం ప్రతీ వాహనదారుడికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. కానీ, కొందరు డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా, కనీసం బండి నడపటం సరిగా రాకపోయిన విచ్చలవిడిగా వాహనాలు రోడ్లపైకి తీసుకొచ్చిన వీరంగం సృష్టించడం ఇప్పటికే మనం అనేకసార్లు చూశాం. కొందరు ఉరుకుల పరుగుల జీవితంలో తీరిక దొరక్క లైసెన్స్ తీసుకోకుండా ఉంటే, మరికొందరు సమయమున్నా.. నిర్లక్ష్యంగా వ్యవహరించి నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త నియమాలతో ఇకపై డ్రైవింగ్ లైసెన్స్ ప్రక్రియ కాస్త సులభతరం చేసింది. ఇప్పుడు డ్రైవింగ్ లైసెన్సుల కోసం ఆర్టీఓ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. డ్రైవింగ్ లైసెన్స్ ప్రక్రియను ప్రభుత్వం సరళీకృతం చేసింది. కొత్త నియమాల ప్రకారం.. డ్రైవింగ్ స్కూల్ నుంచే డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవచ్చు. లైసెన్స్ కోసం అర్హత సాధించడానికి ఏదైనా గుర్తింపు పొందిన డ్రైవర్ స్కూల్ కేంద్రాలలో శిక్షణ పొందాలి. డ్రైవింగ్ స్కూల్ నుండి డ్రైవింగ్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేస్తే డ్రైవింగ్ టెస్ట్ నుండి మీకు మినహాయింపు ఉంటుంది. టూ, త్రీ వీలర్ మోటారు వాహనాల శిక్షణా కేంద్రాలకు మినిమమ్ ఒక ఎకరం, భారీ వాహనాలు మరియు కార్గో ట్రక్కుల ట్రైనింగ్ ఇచ్చే స్కూల్స్‌కి అయితే రెండెకరాలు ఉండాలి. అంతేకాక ఎగ్జామినర్ కనీసం 12 తరగతి పాస్ అయ్యి ఉండాలని నియమాల్లో పేర్కొంది. డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఫిజికల్ టెస్ట్ ఆన్‌లైన్‌లో కూడా హాజరు కావచ్చు. డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలు సర్టిఫికేట్ ఇచ్చిన తరువాత ఆర్టీవో కార్యాలయాధికారికి చేరుకుంటుంది.

## కాంగ్రెస్ నాయకుల అరెస్ట్



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఏప్రిల్ 07:పెంచిన విద్యుత్ చార్జిలను రాష్ట్ర ప్రభుత్వం ఎంటనే తగ్గించాలంటూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు విద్యుత్ సౌధ ముట్టడి కి తరలి వెళ్లకుండా పోలీసులు ముంధస్తు అరెస్ట్ చేశారు . కొడంగల్ పార్టీ మండలాధ్యక్షుడు ఎన్ ప్రశాంత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధాము, పార్టీ నాయకులు ఎండీ యూసుఫ్ ఎం కృష్ణంరాజు రమేష్ బాబు కృష్ణ తదితరులు పాలగొన్నారు.

## బెల్లంపల్లి అంతర్గత రహదారుల్లో భారీ వాహనాలను అనుమతించకండి

**అధికారులకు కాలనీ వాసుల విజ్ఞప్తి**



బెల్లంపల్లి ఏప్రిల్ 7 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణం లోని పలు కాలనీల్లో, మెయిన్ బజార్లో, అంతర్గత రహదారుల్లో, భారీ వాహనాలు రావడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, భారీ వాహనాలు రాకుండా మున్సిపల్ అధికారులు, పోలీసులు, తగిన చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టర్ బస్తీ, శిశు మందిర్ రోడ్డు కాలనీ వానులు విజ్ఞప్తి చేస్తున్నారు. గురువారం నాడు కాలనీవానులు ''ప్రజా పాలన'' ప్రతినిధితో మాట్లాడుతూ స్థానిక దత్తాత్రేయ ట్రేడర్స్ కు సంబంధించిన భారీ వాహనాలు, రహదారిపై రావడంతో మిగతా వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కావున సంబంధిత అధికారులు, శిశు మందిర్ రోడ్డు లో రోడ్డు వెడల్పు అయ్యేంతవరకు భారీ వాహనాలకు అనుమతించవద్దని వారు విజ్ఞప్తి చేశారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ఉపాధి వేట

మరుసటి సంవత్సరం కొక్కుల మారుతి తన కన్నా ఒక సంవత్సరం జూనియర్లతో 1968 జులైలో డిగ్రీ చదవడానికి సిద్ధపడ్డాడు. బి.ఎస్సీలో జాయిన్ అయ్యాడు. నేను అలా కూడా అంగీకరించలేదు. కొక్కుల మారుతి డిగ్రీ ఫైనల్‌లో ఉన్నప్పుడే ఎలక్ట్రిసిటీ ఆఫీసులో బిల్ కలెక్టర్‌గా ఆగస్టు 1972లో ఉద్యోగంలో జాయిన్ అయ్యాడు. మారుతి బ్యాచ్ వాళ్లు తెలంగాణ ఉద్యమంలో డిగ్రీని నాలుగేళ్లు పైగా చదవాల్సి వచ్చింది. దాసరి రామస్వామి 1967లో జగిత్యాలలో డిగ్రీ ఫస్టియిర్‌లో చేరినప్పటికీ ఎందుకో మధ్యలో చదువు ఆగిపోయింది. తరువాత హైదరాబాద్ వెళ్ళాడు. 1968 జూన్‌లో ఆప్కోలో (అప్పుడు హైకో అని పిలిచేవారు) ఉద్యోగం చేస్తూ ఈవినింగ్ కాలేజిలో చేరి ఎమ్.ఏ., ఎల్.ఎల్.బి. దాకా చదివాడు. 1979 అక్టోబర్‌లో పోలీసు డిపార్టుమెంట్‌లో ఉద్యోగంలో చేరి రిటైర్ అయ్యాడు. కరీంనగర్ మానేరు డ్యామ్ కట్టకింద ఇల్లు కట్టుకొని స్థిరపడ్డాడు. ఆనాటి కష్టాల, ఒడిదుడుకులను కొన్ని జ్ఞాపకం చేస్తే "అవన్నీ ఇప్పుడు అక్కరలేదు. జీవితం గెలుచుకోవడం కోసం అనేక కష్టాలు ఎదుర్కొంటూ పైకి వచ్చాము. గెలుచుకున్న జీవితం గురించి చెప్పుకోవాలి" అని అన్నారు. ఈ భావన చాలామందిలో ఉంటుంది. ఆనాటి కష్టాలు, ఒడిదుడుకులు, కన్నీళ్ళు, అవమానాలు చెబితే ఇప్పుడున్న గౌరవం, హోదా తగ్గిపోతుందని వారు వాటిని చెప్పరు. చర్చకు రానీయరు. సింధ్‌బాద్ నావికుడు సాహసాలు, రామాయణ, మహాభారతాలు మొదలైనవన్నీ కష్టాలు, ఒడిదుడుకుల గుండా నడిచినవే. కష్టాలు, ఒడిదుడుకులు, సాహసాలు, సంఘర్షణ లేకపోతే కథే లేదు. అందరూ సుఖంగా ఉన్నారు అనడంతో కథ ముగిసిపోతుంది. కానీ, రామస్వామిలాగే చాలామంది తమ కష్టాలు, ఒడిదుడుకులు వదిలేసి చెప్పడం ద్వారా తమ చరిత్రను తామే డిజోన్ చేసుకుంటున్నారు. పుస్తకాలమీద ఉండే గౌరవంతో పత్రికలంటే ఉండే అభిమానంతో అనేక పత్రికలు పైసా ఖర్చు లేకుండా చదువుకోవచ్చని కొంతకాలం పేపర్ బోయ్‌గా పనిచేశాను. 1967లో పత్రికలకు ఇద్దరు ఏజెంట్‌లు ఉండేవారు. కొండా శంకరయ్య పాత బస్టాండ్‌లో హోటల్ నడుపుతూ ఆంధ్రభూమి, డెక్కన్ క్రానికల్ తెప్పించేవాడు. ధరూర్ క్యాంపు ఉద్యోగులు కొత్తగా ఊళ్ళో పెరగడం వల్ల ఆంధ్రభూమి 200 కాపీలు 150 కాపీల దాకా డెక్కన్ క్రానికల్ పత్రికలు వచ్చేవి. ఫియాజుద్దీన్ ధరూర్ క్యాంపులో ఉద్యోగం చేస్తూ పత్రికల ఏజెన్సీ తీసుకున్నాడు. చాలా సౌమ్యుడు. ఆయనకు కోపం రావడమంటూ తెలియదు. ఆయనకు ఇంగ్లీషులో ఉత్తరాలు రాయడం బాగా వచ్చు. అందువల్ల ఇంగ్లీషులో ఉత్తరాలు రాసి ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ, బ్లిడ్జ్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, హిందూ, రహన్‌మాఎదక్కన్, సియాసత్ వంటి దిన, వార పత్రికలను, షమ వంటి ఉర్దూ మాసపత్రికలను తెప్పించేవాడు. ఆయనవద్ద మూడు నెలలు పేపర్ బోయ్‌గా పని చేశాను. నాకు ర్యాలీ సైకిల్ ఉండేది. ర్యాలీ సైకిల్‌పై ఊరంతా తిరుగుతూ పత్రికలు పంచేవాడిని. తలుపులు వేసి ఉంటే తలుపు సందుల్లోంచి, తలుపు చెక్కల సందుల్లోంచి పత్రికను లోపలికి వేయడం ఒక నైపుణ్యం. బంగ్లా మీదికి పత్రికను విసిరేయడం ఒక విద్య. నెలవారీ బిల్లు కలెక్షన్ ఒక పెద్ద పని. మూడు నెలలు పని చేశాను. యేడాది గాసం ఒకసారే కొనుక్కునే అలవాటు మాది. అందుకని వసూలైన పైసల్లోంచి యేడాదికి సరిపడే ఒడ్లు ముందు కొనేశాను. ఒడ్లు కొనుక్కున్న తర్వాత కలెక్షన్ అప్పగించేటప్పుడు లెక్క చెప్తూ జీతం అడ్వాన్స్‌గా వాడుకున్నానని చెప్పాను. ఆయన నవ్వి ఊరుకున్నాడు. వేరేవాళ్ళయితే ఎంత తిట్టేవాళ్ళో. అప్పుడు మా పెదనాన్న కొడుకు లింబగిరి అన్న మెట్‌పెల్లి ఖాదీ శాఖ మేనేజర్‌గా పనిచేసేవాడు. చిన్నన్న లింబయ్య అన్న బీడీలు చేసేవాడు. పెదనాన్న పెద్దమ్మతోపాటు మా ఇంటి పోర్షన్‌లో ఉండేవారు. చిన్నన్న హెచ్ఎస్‌సి ఫస్ట్ క్లాస్‌లో పాసై పోస్టాఫీసులో ఉద్యోగం వస్తదని ఎదురుచూస్తూ ఉండేవాడు. చిన్నన్న తర్వాత నాక్కూడా పోస్ట్ ఆఫీస్‌లో ఉద్యోగం రావాలి, వస్తుంది అని పూర్తి నమ్మకంగా ఉండేది. కొంతకాలం ఫయాజుద్దీన్ పేపర్ ఏజెంటు దగ్గర పనిచేసే అనుభవం వేరు. హాయిగా ఉండేది. ప్రింటింగ్ ప్రెస్ నడిపే పోచమల్లు భీమయ్య దగ్గర స్వభావం అందుకు పూర్తి భిన్నం. నేర్చుకోవడానికి ఏమీ లేదు. షాపులో కూర్చోవడం ఏందుకు? అని వదిలేశాను. పైగా ఆ బిల్లుల ఆర్డరు తీసుకోవడం, ఆర్డర్ చేయడం అదేదో రహస్యమన్నట్టు వివరాలు తెలియనిచ్చేవాడు కాదు. దాంతో విసుగు పుట్టింది. అక్కడ్నుంచి బయట పడ్డాను.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## అందరూ ఆరోగ్యం గా ఉండాలి.. అందులో మనం ఉండాలి




మధిర ఏప్రిల్ 7 ప్రజా పాలన ప్రతినిధి:మండలం పరిధిలో గురువారం నాడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా దెందుకూరు గ్రామంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్బంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా శశిధర్ ఆధ్వర్యంలో పారా మెడికల్ బృందం పిహెచ్సి దెందుకూరు తరపున వివిధ ఆరోగ్య చిత్రపటాల ద్వారా అవగాహన ర్యాలీ ప్రదర్శించారు. ఆరోగ్య విస్తీర్ణ అధికారి హెచ్ఈఒసనప గోవింద్ హెల్త్ విజిటర్ బి కౌసెల్య మాట్లాడుతూ సమాజంలో ప్రతిమనిషి ఆయు రారోగ్యాలతో పదికలాలు పాటు చల్లగా ఉండాలి అంటే సరైన పోషకాహారం తీసుకోని రిస్క్ ఫ్యాక్టర్స్ అనగా మానసిక వత్తిడి తగ్గించుకొని దుర్వ్యసనాలకు దూరంగా ఉండి మంచి మానసిక శారీ రక%శీ%గా ఆరోగ్య%శీ% కలిగి ఉండాలి అని తెలియజేసి నారు. అదే విధంగా ఏ ఆరోగ్య సమస్య ఉన్నా వెంటనే ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చి డాక్టర్ ను కలవాలి అని పిహెచ్సిలో ఉచితంగా అన్ని జబ్బులకు రక్త పరీక్షలు చేసి టి హబ్బు ద్వారా సెల్ కి వారి వారి ఆరోగ్య వివరాలు పంపుతారు అని సూచించారు. ఈ కార్యక్రమం పిహెచ్సి పరిధిలో పని చేసి ఎఎన్ఎమ్ లు హెల్త్అసిస్టెంట్ లు స్టాఫ్ నర్స్ లు ఫార్మా సిస్ట్ ఆశ కార్యకర్తలు లు సూపర్ వైజర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మన భూమి మన ఆరోగ్యం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం



మధిర ఏప్రిల్ 7 ప్రజా పాలన ప్రతినిధి మనభూమి మన ఆరోగ్యంప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మాటూరు పేట పి ఎస్ సి వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో కృష్ణాపురం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ కాలేజ్ నందు ప్రిన్సిపాల్ ఎస్ కె షమీం మేడం అధ్యక్షతన విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు భాస్కర్ రావు మాట్లాడుతూ %ఔనూ% ఈ సంవత్సరనినాదం మన భూమి, మన ఆరోగ్యంఅంటే పర్యావరణంమార్పుల తోనే ఎక్కువగా ఎండలు, కుండపోత వర్షాలు, జంతువుల నుండి మనుషులకు సంక్రమిస్తున్న ప్రతి మూడు అంటు వ్యాధులలో రెండు జంతువుల నుంచి వచ్చినవే! కలుషిత జలాలతో పండే ఆహార పదార్థాలు తినడం వల్ల వచ్చే క్యాన్సర్లు, జీర్ణ సంబంధిత అనారోగ్యాలు, ఎలుకల ద్వారా వచ్చే ప్లేగు, మొన్న వచ్చిన బ్లాక్ ఫంగస్, పురుగు మందుల ప్రభావం వల్ల ఆహార పదార్థాలు కలుషితం వల్ల గర్భిణీ స్త్రీలలో సమస్యలు, పిల్లల ఎదుగుదలలో లోపాలు ,పిల్లలకు వచ్చే అనారోగ్యాలు ఎక్కువగా ఉంటాయి. కావున ప్రజలు గాలి కాలుష్యం, పర్యావరణ కాలుష్యం నుంచి తమను తాము రక్షించుకోవాలంటే నివారణ ఒక్కటే మార్గం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి మాస్క్ ధరించాలి సురక్షిత మంచినీరు త్రాగాలి.

## కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**




మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 07, ప్రజాపాలన : కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్, స్వీపర్లు, పేషంట్ కేర్ లలో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని అన్నారు. సాయి ఏజెన్సీ ద్వారా కాంట్రాక్ట్ పద్ధతి లో విధులు నిర్వహిస్తున్నా కార్మికులకు గత మూడు నెలలు నుండి ఇప్పటివరకు వేతనాలు ఇవ్వలేదని, ఇలా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం సరియైన విధానం కాదని విమర్శించారు. జిల్లాలోని కాంట్రాక్టర్ కార్మికులకు సకాలంలో జీతం ఇవ్వకపోవడం వలన కార్మికులు మానసికంగా,ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చిప్పకుర్తి కుమార్,నరేష్,శిలా, సుమలత, స్వరూప,లక్ష్మి, దుబ్బమ్మ, సువర్ణ,శంకర్,నరసయ్య, తాజ్,క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు మా లక్ష్యం: మిస్సైల్ మాన్ హెల్పింగ్ హ్యాండ్ సంస్థ



బోనకల్ ,ఏప్రిల్ 7 ప్రజాపాలన ప్రతినిధి: మిస్సైల్ మ్యాన్ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వారిచే కె వి ఎం జడ్ పి ఎస్ ఎస్ ఆళ్లపాడు పాఠశాల నందు 10 వ తరగతి విద్యార్థి విద్యార్థులనకు పరిక్ష ప్యాడులు, పేన్నులు, నోటు బుక్ లు పంపిణీ చేశారు. అళ్లపాడు పాఠశాల నందు 10వ తరగతి చదువు తున్న విద్యార్థులకు సహాయం మా నేస్తం చిరునవ్వే మా లక్ష్యం అనే నినాదంతో సంస్థ ఫౌండర్లు వి నరేష్, ఏమ్ రమేష్, వి క్రిష్ణ, షేక్ జానీమీయా, జి ఉదయ్ కూమార్ లు లక్ష్యం కోసం సహాయం చేయాలనీ నిర్ణయించుకున్నారు. చిన్న దైన లక్ష్యం పేద్దగా ఉండాలి చేసే సహాయం విద్యార్థుల భవిష్యత్తు కోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ప్రధానోపాధ్యాయులు రమేష్ అధ్యక్షతన సర్పంచ్ మర్రి తిరుపతిరావు చేతులు మీదగా పరిక్షలకు అవసరమైన 6 రకాల బ్యాగ్ కిట్టు ను అందజేశారు. సంస్థ వారిని సర్పంచ్ మర్రి తిరుపతిరావు అభినందించారు. ఈకార్యక్రమంలో సంస్థ ఫౌండర్స్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి పనులను ప్రారంభించిన సర్పంచ్ బూడిద రాంరెడ్డి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 7ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఉప్పరిగూడ గ్రామంలో ఈరోజు సర్పంచ్ బూడిద రామిరెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూడిద రాంరెడ్డి ఎండవేడిమికి కప్పుకోవడానికి సొంత ఖర్చులతో కూలీలకు సుమారు 300 మందికి ప్రతి ఒక్కరికి తువ్వాలలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు సర్పంచ్ గారు చేస్తున్న సేవా కార్యక్రమాలను మరియు గత 20 సంవత్సరాల నుండి కూడా ఇటువంటి పనులు ఎవరు చేయలేదని అలాగే గ్రామంలో ఆలయాలు మొదలుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు అనంతరం 11 గంటలకు గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహారెడ్డి వార్డు సభ్యులు పద్మమ్మ శ్రీ వేణి శశిరేఖ అనిత కో ఆప్షన్ సభ్యులు సురేందర్ రెడ్డి గోపాల్ కార్యదర్శి రిషిక నేత కారోబార్ నరసింహ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేపటి ఆరోగ్యం కోసం పోరాడుదాం



మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 07, ప్రజాపాలన : రేపటి ఆరోగ్యం కోసం కలిసి పోరాడుదామని అడ్వకేట్, రైతు హెల్త్ ఫోరం ప్రెసిడెంట్ రాజ లింగు మోతే అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం ఫోరం కార్యాలయంలో సభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సగటు మనిషకి వైద్యం పెను భారంగా మారిందని, వైద్యుల ఫీజులు,రోగ నిర్ధారణ పరీక్షలు, అడ్మిషన్ ఛార్జీలు,ఔషధాల ధరలు అన్ని వర్గాల ప్రజలకు తలకు మించిన భారంగా ఉందని అన్నారు. ఈ భారం తగ్గాలంటే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో,ప్రధాన ఆసుపత్రుల్లో, కార్పోరేట్ ఆరోగ్య వ్యవస్థ లో జనరిక్ మందుల వినియోగాన్ని అనివార్యం చేయాలి. ప్రభుత్వాలు, ఔషధ కంపెనీలు, వైద్యులు సమిష్టిగా కృషిచేసి,ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: సి ఐ మురళి




మధిర ఏప్రిల్ 27 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు పోలీస్ సర్కిల్ పరిధిలోపదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్స్ ను సన్మానించిన సీఐ మురళిబాధ్యతతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మధిర సిఐ వడ్డేపల్లి మురళి సూచించారు మధిర పోలీస్ సర్కిల్ పరిధిలో కానిస్టేబుల్ గా పనిచేసి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన పలువురు హెడ్ కానిస్టేబుల్స్ ను స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతి పొందిన వారు విధినిర్వహణలో ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## రామచంద్రాపురం గ్రామంలో సీసీ కెమెరాల పై అవగాహన సదస్సుం



మధిర 7ఏప్రిల్ ప్రజా పాలన ప్రతినిధి: మండలం పరిధిలోని రామచంద్రాపురం గ్రామ పంచాయతీ లోని సీసీ కెమెరాల పై అవగాహన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మార్తా నరసింహ రావు ఆధ్వర్యంలో రూరల్ ఎస్ఐ భవాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై భవాని మాట్లాడుతూ సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత వాటి ఉపయోగాలుగురించిప్రతిగ్రామపంచాయతీలో కెమెరా ఉండాలని ఆమె కోరి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ పోలీస్ సిబ్బంది,మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం




మధిర ఏప్రిల్ ఏడో తేదీ ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో గురువారం నాడు మార్టూరుగ్రామంహనుమాన్ కాలనీ లో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం మొదలైంది. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఈ యొక్క భారీ అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతి , జరిగినట్లు ఆమె తెలిపారు ఈ సందర్భంగా గ్రామ గ్రామ ప్రజలకు భక్తులకు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ అందరూ కలిసికట్టుగా అన్నదాని కార్యక్రమం చేయటం శుభపరిణామం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయడం మన గ్రామంలో లో ప్రజల అందరికీ శుభపరిణామం ఆమె తెలిపారు వై సర్పంచ్ కాశి కోటేశ్వరావు ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వర్లు గారు మరియు శ్రీ అభయాంజనేయ స్వామి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ వసంతమ్మ సేవా సదనము లో అన్న వితరణ



మధిర ఏప్రిల్ 7 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు ప్రముఖ అధ్యాపకులు రిటైర్డ్ ఉపాధ్యాయుడు కీర్తిశేషులు లికొలగాని వెంకటేశ్వర్లులి సంవత్సరికం సందర్భంగా వారి కుమారులు బూసా కోటేశ్వరరావు 'కొలగని శ్రీనివాసరావు కొలగని ప్రసాదరావు కొలగని జగన్ మోహన్ డాక్టర్ వసంతమ్మరి సేవాసదనము మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులకు మరియు సిబ్బంది అన్న వితరణ నిర్వహించారు ఈ సందర్భంగా సేవా సదనం డైరెక్టర్ డాక్టర్ కే షిలా రాము మాట్లాడుతూ కొలగని వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు దేవుని ఆశీర్వాదాలు ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు సేవా సదనము కేర్ టేకర్ నారి కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## బ్లడి మేరీ కేసును చేధించడానికి వస్తోన్న సీఐ ప్రభాకర్..!




"బ్లడీ మేరీ" అనే క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ తో దక్షిణాది హీరోయిన్ నివేతా పేతురాజ్ ఓటీటీ ప్రపంచంలోకి అడుగుపెడుతున్న సంగతి తెలిసిందే. 'ప్రేమమ్' ఫేమ్ చందు మొండేటి ఈ ఒరిజినల్ సిరీస్ కు దర్శకత్వం వహించారు. ఇది టాలెంటెడ్ డైరెక్టర్ కు డిజిటల్ డెబ్యూ. పాపులర్ తెలుగు ఓటీటీ ఫ్లాట్ ఫార్మ్ ఆహా వేదికగా 'బ్లడీ మేరీ' ఒరిజినల్ స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే విడుదలైన నివేదా పేతురాజ్ ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. ఈ క్రమంలో బ్రహ్మాజీ – కిరీటి – రాజ్ కుమార్ కసిరెడ్డి పాత్రలకు సంబంధించిన లుక్స్ ని రివీల్ చేశారు. తాజాగా 'బ్లడీ మేరీ' లో కీలక పాత్ర పోషించిన అజయ్ పాత్రని మేకర్స్ పరిచయం చేసారు. ఇందులో సీఐ ప్రభాకర్ అనే క్యారక్టర్ లో అజయ్ కనిపించనున్నాడు. బ్లడీ మేరీ కేసుని చేధించడానికి సీఐ త్వరలో రాబోతున్నాడని పేర్కొన్నారు. అంధురాలైన మేరీ తనలోని లోపాలను అధిగమించి శత్రువులతో ఎలా పోరాడింది? తన ప్రియమైన వారిని ఎలా కాపాడుతుంది? అనే ఆసక్తికరమైన కథాంశంతో "బ్లడీ మేరీ" సిరీస్ ని రూపొందించినట్లు తెలుస్తోంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వ ప్రసాద్ ఈ క్రైమ్ థ్రిల్లర్ ను నిర్మించారు. వివేక్ కూచిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరించారు. ఎంఎం కీరవాణి తనయుడు కాలభైరవ సంగీతం సమకూర్చారు. కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీ అందించగా.. విప్లవ్ ఎడిటింగ్ వర్క్ చేసారు. తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకోడానికి 'ఆహా వీడియో' ఎప్పటికప్పుడు ఫ్రెష్ కంటెంట్ తో వస్తోంది. ఇటీవల స్ట్రీమింగ్ చేయబడిన వెబ్ సిరీస్ లు మంచి వ్యూయర్ షిప్ సాధించాయి. ఈ క్రమంలో ఇప్పుడు 'బ్లడీ మేరీ' వంటి ఇంట్రెస్టింగ్ ఒరిజినల్ తో రాబోతోంది. ఏప్రిల్ 15న ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుందని సమాచారం.

## విజయ్ తో సినిమాపై ఓ రేంజ్ లో ఎగ్జైట్ అవుతున్న రష్మికా..!



లేటెస్ట్ గా సౌత్ ఇండియన్ సినిమా దగ్గర అనౌన్స్ చేసిన మరో క్రేజీ ప్రాజెక్ట్ "థలపతి 66". కోలీవుడ్ స్టార్ హీరో ఇళయ థలపతి విజయ్ హీరోగా దర్శకుడు వంశీ పైడిపల్లితో అనౌన్స్ చేసిన ఈ భారీ సినిమాతోనే విజయ్ తెలుగు ఎంట్రీ కూడా ఇవ్వబోతున్నాడు. అయితే ఈ సినిమా నిన్ననే గ్రాండ్ గా లాంచ్ కాగా చిత్ర ప్రధాన యూనిట్ అంతా కూడా హాజరు కాగా ఇండస్ట్రీ వర్గాల్లో అటు తమిళ్ మరియు తెలుగులో ఈ సినిమా హైలైట్ గా నిలిచింది. అయితే ఈ సినిమాలో మొదటిసారిగా విజయ్ తో రష్మికా మందన్నా నటిస్తున్నట్టు మేకర్స్ అనౌన్స్ చెయ్యగా విజయ్ తో ఫస్ట్ టైం నటిస్తుండడంతో రష్మికా అయితే ఓ రేంజ్ లో ఎగ్జైటింగ్ ఫీల్ అవుతుంది. అసలు మాటల్లో చెప్పలేని విధంగా ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న తరుణం ఇప్పుడు వచ్చింది అని విజయ్ సర్ తో యాక్ట్ చెయ్యబోతున్నాను పాటలకి కలిసి డాన్స్ చెయ్యబోతున్నాను. ఇదంతా ఒక వేరే ఫీల్ లా ఉంది అంటూ సోషల్ మీడియాలో విజయ్ తో కలిసి కొన్ని ఫోటోలు నిన్న ముహూర్తం నుంచి షేర్ చేసుకుంది. దీనితో ఇద్దరి అభిమానులు కూడా ఆనందం వ్యక్తం చేస్తూ సిల్వర్ స్క్రీన్ పై ఈ జంట కెమిస్ట్రీ ఎలా ఉంటుందో అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ఆ హీరోలతో నన్ను పోల్చొద్దు.. యశ్ రిక్వస్ట్!




యశ్.. ఈ పేరు తెలియని సినీ ప్రియులు ఉండరు. కన్నడ ఇండస్ట్రీ లో ఓ సీరియల్ ద్వారా కెరీర్ స్టార్ట్ చేసిన ఈయన.. ఆ తర్వాత హీరోగా మారి అంచలంచలుగా ఎదుగుతూ స్టార్ ఇమేజ్ను సొంతం చేసుకున్నాడు. కన్నడలో రాక్స్టార్గా సూపర్ క్రేజ్ సంపాదించుకున్న యశ్.. 'కేజీఎఫ్ చాప్టర్ 1' విడుదలతో ఓవర్ నైట్ పాన్ ఇండియా స్టార్గా మారిపోయాడు. గోల్డ్ మైనింగ్ నేపథ్యం లో వచ్చిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా బ్లాక్ బస్టర్ హిట్గా నిలిచి భారీ లాభాలను తెచ్చి పెట్టింది. ఇక ప్రస్తుతం యశ్ 'కేజీఎఫ్ చాప్టర్ 2'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధంగా ఉన్నాడు. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హెంబాలే ఫిల్మ్స్ బ్యానర్ పై విజయ్ కిరగందూర్ భారీ బడ్జెట్ తో నిర్మించారు. ఇందులో శ్రీనిది శెట్టి హీరోయిన్ గా నటించగా.. సంజయ్ దత్ మాలవికా అవినాష్ సరన్ శక్తి తదితరులు కీలక పాత్రలను పోషించారు. ఎప్పుడో షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం.. అనేక వాయిదాల అనంతరం ఏప్రిల్ 14న విడుదల అయ్యేందుకు మస్తాబవుతోంది. ఈ నేపథ్యంలోనే మేకర్స్ జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తూ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేస్తున్నారు. ఇందులో భాగంగా హీరో యాశ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అక్కడ ఆయన్ను బాలీవుడ్ స్టార్ హీరోలైన షారుఖ్ ఖాన్ సల్మాన్ ఖాన్ లతో పోల్చుతూ యాంకర్ ప్రశంసలు కురిపించింది. దాంతో యశ్ వెంటనే రియాక్ట్ అవుతూ.. తనను ఆ హీరోలతో పోల్చవద్దని రిక్వస్ట్ చేశాడు. 'నన్ను అంత పెద్ద స్టార్స్ తో పోల్చొద్దు. వారు ఇండస్ట్రీకి మూలస్థంబాలు లాంటి వారు. వారితో నన్ను పోల్చడం సరికాదు. నేను వారిని చూసే ఇండస్ట్రీకి వచ్చాను' అని చెబుతూ యశ్ తన వ్యక్తిత్వాన్ని చాటుకున్నాడు. ఈ క్రమంలోనే కేజీఎఫ్ 2 గురించి మాట్లాడుతూ.. 'ఇది కన్నడ సినిమా కాదు. ఇదో ఇండియన్ సినిమా.. టాలీవుడ్ కోలీవుడ్ బాలీవుడ్ అంతా వేరు కాదు. మొత్తం మన ఇండియన్ సినిమా ఇండస్ట్రీనే. కంటెంట్ బావుంటే దేశమే కాదు ప్రపంచం మొత్తం సినిమాను ఆదరిస్తుందని నేను నమ్ముతున్నా' అంటూ చెప్పుకొచ్చాడు. దీంతో యాశ్ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్గా మారాయి.

## ఆ స్టార్స్ ముగ్గుర్ని కొట్టేలా పుష్పరాజ్ ప్లానింగ్!





పుష్ప ది రైజ్ సక్సెస్ తో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్ ఇండియాలో ఫేమస్ అయిన మాట వాస్తవం. నటుడిగా తన సత్తా ఏంటి? అన్నది పుష్ప చిత్రం పాన్ ఇండియా లెవల్లో చాటింది. పుష్ప రాజ్ పాత్రల్లో ఆద్యంతం ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. నటుడిగా బన్నీ ఇమేజ్ ని తొలి భాగం రెట్టింపు చేసింది. కానీ బన్నీ లో సిసలైన ట్యాలెంట్ మాత్రం బయట పడని సంగతి తెలిసిందే. అదే స్టైలిష్ స్టార్ గా విష్కరించిన తనలో డాన్సింగ్ స్కిల్స్ .పుష్పలో డాన్స్ పరంగా బన్నీ మార్క్ ఎక్కడా కనిపించదు. సిగ్నేచర్ స్టెప్పులుండవు..హుక్ స్టెప్పులు పెద్దగా కనిపించవు. కేవలం శ్రీవల్లి పాటలో సింపుల్ హుక్ స్టెప్ తోనే ఆకట్టుకుంటాడు. బన్నీ ట్యాలెంట్ కి అలాంటివి చాలా చిన్నవి. అసలు బన్నీ దృష్టిలో అది డాన్సే కాదన్నది అతని ఫ్యాన్స్ అభిప్రాయం. పాన్ ఇండియాకి బన్నీ గొప్ప డాన్సర్ అని తెలిపే ఛాన్స్ మొదటి భాగంలో దొరకలేదు. మరి ఆ ఛాన్స్ ఇప్పుడు తీసుకుంటున్నారా? పుష్ప ది రూల్ లో బన్నీ మార్క్ మూవ్ మెంట్స్ ఉంటాయా? అంటే అవుననే టాక్ వినిపిస్తుంది. ఆ వివరాల్లోకి వెళ్లే బన్నీ ఇంతగా ఇన్ స్పైర్ చేసిన ఘటన గురించి గుర్తు చేయాలి. ఆర్ ఆర్ ఆర్ చిత్రంతో నాటు నాటు అంటూ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్-యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇద్దరు గొప్ప డాన్సర్లగా పాన్ ఇండియాలో ప్రూవ్ చేసుకున్నారు. బాలీవుడ్ హీరో అమీర్ ఖాన్ సైతం నాటు నాటు పాటకి కాలు కదిపారు. అలాగే బీస్ట్ రిలీజ్ కి ముందే హల్లమితి హబీబియో సాంగ్ తో తలపతి విజయ్ ఫేమస్ అయిపోయారు. సోషల్ మీడియాలో విజయ్ స్టెప్పులు ట్రెండింగ్ లో నిలిచాయి. ఇలా ముగ్గురు హీరోలు ఐకాన్ స్టార్ కి సవాల్ విసిరారు. ఇప్పుడు దాన్ని బ్రేక్ చేయాల్సిన స్పిరిట్ బన్నీ లో రగిలినట్లు కనిపిస్తుంది. అందుకే పుష్ప రెండవ భాగంలో తనదైన మార్క్ స్టెప్పులతో అదరిపోవాలని కొరియోగ్రఫర్ శేఖర్ మాస్టర్- జానీ మాస్టర్ లకి ఆదేశిలిచ్చినట్లు సమాచారం. షేక్ చేసే కొన్ని క్రేజీ డాన్స్ మూవ్ మెంట్స్ కోసం తరుచూ ఆ ఇద్దర్ని బన్ని కలుస్తున్నారుట. వాటికి సంబంధించి వర్కౌట్లు చేస్తున్నట్లు సమాచారం. అయితే బన్ని స్టైలిష్ డాన్సర్ అని బాలీవుడ్ లో చాలా మందికి తెలుసు. ఇటీవలే అలియాభట్ కూడా బన్నీ లో స్టైలిష్ యాంగిల్ గురించి ప్రస్తావించింది. బన్నీ లో స్టైల్ బాడీలోనే ఉందని..అతను గొప్ప డాన్సర్ ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని కీర్తించింది. పుష్ప ది రూల్ చిత్రానికి సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా...మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే.

## మెగా ప్రిన్స్ నెక్ట్స్ టార్గెట్ అదేనా..?



మెగా బ్రాండ్ తో హీరోగా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చిన వరుణ్ తేజ్.. కెరీర్ ప్రారంభం నుంచీ విభిన్నమైన కథలు ప్రయోగాత్మక సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడున్న హీరోలలో తక్కువ టైంలో ఎక్కువ వ్యత్యాసం ఉన్న సినిమాలు చేసిన తీసిన హీరో వరుణ్ అనే చెప్పాలి. 'కంచె' 'ఫిదా' 'లోఫర్' 'తొలిప్రేమ' 'ఎఫ్ 2' 'గద్దలకొండ గణేష్' వంటి చిత్రాలలో సూపర్ హిట్స్ కూడా అందుకున్నారు వరుణ్. మధ్యలో 'అంతరిక్షం' లాంటి సినిమాలు ఫ్లాప్ అయినప్పటికీ.. కొత్త కథలకే ప్రాధాన్యమిస్తూ వస్తున్నారు. ఇదే క్రమంలో ఇప్పుడు 'గని' వంటి స్పోర్ట్స్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు వరుణ్. కిరణ్ కొర్రపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని రేపు ఏప్రిల్ 8న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో అల్లు బాబీ – సిద్దు ముద్ద ఈ సినిమాని నిర్మించారు. బాక్సింగ్ నేపథ్యంలో రూపొందిన 'గని' చిత్రంలో ప్రొఫెషనల్ బాక్సర్ గా కనిపించడానికి వరుణ్ తేజ్ చాలా హార్డ్ వర్క్ చేశారు. దీని తర్వాత మెగా ప్రిన్స్ నటించిన 'ఎఫ్ 3' సినిమా ఇదే సమ్మర్ లో విడుదల కానుంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్ తో కలిసి చేసిన ఈ సినిమా.. మే 27న థియేటర్లలోకి రానుంది. ఇది బ్లాక్ బస్టర్ 'ఎఫ్ 2' ఫ్రాంచైజీలో రూపొందింది. వరుణ్ ఇటీవలే మరో డిఫరెంట్ కాన్సెప్ట్ తో సరికొత్త మూవీని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. విలక్షణ దర్శకుడు ప్రవీణ్ సత్తారు తెరకెక్కించనున్న ఈ చిత్రాన్ని బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించనున్నారు. అయితే వరుణ్ తేజ్ నెక్స్ట్ టార్గెట్ పాన్ ఇండియా అని తెలుస్తోంది. గత కొంతకాలంగా టాలీవుడ్ హీరోలందరూ పాన్ ఇండియా సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. మెగా ఫ్యామిలీలో చిరంజీవి – రామ్ చరణ్ – పవన్ కళ్యాణ్ వంటి వారు ఇప్పటికే పాన్ ఇండియా సినిమాలు చేశారు. ఈ క్రమంలో వరుణ్ కూడా గత కొన్ని నెలలుగా ఒక పాన్ ఇండియన్ చిత్రం కోసం చర్చలు జరుపుతున్నారని టాక్. సోనీ పిక్చర్స్ ఇండియా భారీ బడ్జెట్ తో ఈ ప్రాజెక్ట్ ని నిర్మిస్తారట. దేశభక్తిని చాటిచెప్పే ఈ చిత్రంలో కథానాయకుడు ఎయిర్ ఫోర్స్ పైలట్ పాత్రలో కనిపిస్తారని అంటున్నారు. తెలుగుతో పాటుగా అన్ని ప్రధాన భారతీయ భాషల్లో ఈ సినిమాను ప్లాన్ చేస్తున్నారని.. దీంతోనే వరుణ్ తేజ్ బాలీవుడ్ ఎంట్రీ ఇస్తారని టాల్ నడుస్తోంది. త్వరలోనే అధికారికంగా అనౌన్స్ చేసి దసరా పండుగ సందర్భంగా ఈ చిత్రాన్ని లాంచ్ చేస్తారని వార్తలు వస్తున్నాయి. ఇందులో నిజమెంతో తెలియాలంటే ఇంకొన్నాళ్ళు ఆగాల్సిందే.

## వీరమల్లు" సెట్స్ లో పవన్ లేటెస్ట్ లుక్స్ వైరల్.!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో పవన్ కెరీర్ లోనే మోస్ట్ అవైటెడ్ సినిమాగా ఉన్నటువంటి ఫస్ట్ భారీ పాన్ ఇండియా సినిమా "హరిహర వీరమల్లు" కూడా ఒకటి. పవన్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ యాక్షన్ డ్రామాగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్ కి సంబంధించి గత రెండు రోజులుగా పలు టాక్ లు వినిపించాయి. కానీ వాటి కన్నా ముందే పవన్ ఈ సినిమా సెట్స్ లో కనిపించి ఆశ్చర్యపరిచారు. అయితే ఇందులో పవన్ స్టిఫ్ లుక్ వైరల్ గా మారిపోయింది. బహుశా యాక్షన్ సీన్ కోసం సిద్ధం అవుతున్నట్టుగా అనిపిస్తుంది. దీనితో ఈ ఆన్ లొకేషన్ స్టిల్ సోషల్ మీడియాలో అభిమానుల మధ్య ఓ రేంజ్ లో వైరల్ అవుతుంది. ఇక ఈ సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తుండగా కీరవాణి సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989